నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 6-12-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 ▪ Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:97 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

అతులిత ప్రపంచ నేతగ
నతులను గొనినట్టి ఘనుడు నాయకుడు పుతిన్
సతతము మేళ్ళొనరింపగ
స్తుతమగు మన భారతమును జూడగ వచ్చెన్ !!

(ప్రపంచ నేత రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటనకు వచ్చారు?)

-రాధశ్రీ
సెల్:9494481210

కులం మతం రాజకీయ
కుత్సితాల్లో పెంచుతుంద్రు
ప్రజలనంతా అస్తిత్వం
పంజరాల్లో ఉంచుతుంద్రు
విభజించి మూర్ఖత్వపు
విద్వేషం పెంచుతుంద్రు
సమభావన మానవత
సమైక్యత చంపుతుంద్రు

-వేల్పుల నారాయణ
9440433475

తటస్థంగా కాదు.. శాంతి వైపు ఉన్నాం: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఉక్రెయిన్- రష్యా సంక్షోభంపై ప్రధాని మోదీస్పందిస్తూ.. భారత్ తటస్థంగా లేదు అని, తాము శాంతి వైపు ఉన్నామని అన్నారు. ఢిల్లీలో శుక్రవారం హైదరాబాద్ హౌజ్‌లో పుతిన్‌తో జరిగిన సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చర్చల, దౌత్యం ద్వారా ఉక్రెయిన్ సంక్షోభానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని మోదీ పేర్కొన్నారు. ఆ సంక్షోభానికి శాంతియుత పరిష్కారాన్ని ఆశిస్తున్నామని, దానికే తమ మద్దతు ఉంటుందని ప్రధాని తెలిపారు. అయితే మోదీ వ్యాఖ్యలకు పుతిన్ స్పందించారు. ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు శాంతియుత పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామని పుతిన్ తెలిపారు.

శాంతి మార్గంలోనే ప్రపంచ సంక్షేమం ఉందన్నారు. కలిసికట్టుగా శాంతి కోసం మార్గాలు అన్వేషించాలన్నారు. గత కొన్ని రోజులుగా ఆ దిశగా చర్యలు జరుగుతున్నాయని, తనకు విశ్వాసం ఉందని, ప్రపంచంలో మళ్లీ శాంతి వికసిస్తుందని ఆశిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. అయితే ఉక్రెయిన్, రష్యా మధ్య ఉన్న సంక్షోభాన్ని పరిష్కరించేందుకు అమెరికా కూడా ప్రయత్నాలు చేపట్టింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పంపిన దౌత్యవేత్త విట్‌కాఫ్ కూడా కొన్ని రోజుల క్రితం పుతిన్‌తో చర్చలు జరిపారు

మీరు ఆశీర్వదిస్తే ఢిల్లీని ఢీకొడతా..

-మోదీ ప్రభుత్వానికి సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్

వరంగల్, డిసెంబర్ 5: ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు మోదీ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు సహకరించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తే ఢిల్లీని ఢీకొడతానని హెచ్చరించారు. తనకు వయస్సు ఉందని, ఓపిక ఉందని కేంద్రాన్ని నిలదీస్తానని వార్నింగ్ ఇచ్చారు. ఇవాళ(శుక్రవారం) నర్సంపేటలో సీఎం పర్యటించారు. రూ.508 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి.

మళ్లీ అబద్దాలు చెబుతున్నారు..

'జూబ్లీహిల్స్ ఎన్నిక రెఫరెండం అన్నోళ్లు ఇంట్లో పండుకోక మళ్లీ అబద్దాలు చెబుతూ తిరుగుతున్నారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ ను బండకేసి కొట్టారు. అభివృద్ధి జరగాలంటే మంచి సర్పంచ్‌ను ఎన్నుకోండి. స్థానిక సంస్థల ఎన్నిక ల్లో క్వార్టర్‌కో, హాఫ్‌కో, పుల్లుకో ఓటు వేయొద్దు. ఎన్నికల్లో పైసలు ఖర్చు చేయొద్దు, ప్రజల మనసుతో గెలవాలి. గ్రామాల్లో ఉండే యువ కులు సర్పంచ్ ఎన్నికల్లో పోటీచే యండి. గ్రామాల్లో సర్పంచులు మంచోళ్లను గెలిపిస్తే అభివృద్ధి సాధ్యమవుతుంది. వరంగల్ ఎయిర్‌పోర్ట్ కోసం మాజీ సీఎం కేసీఆర్ ఎనాడైనా ఆలోచించారా.. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఎక్కడా ఎయిర్‌పోర్ట్ నిర్మించాలన్నా ఆలోచన కేసీఆర్‌కు రాలేదు. మార్చి 31వ తేదీలోపు వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ పనులు ప్రారంభిస్తాం. గడీల పాలనను ప్రజలు కూలగొట్టారు. పదేళ్లలో గత పాలకులు మాత్రమే భారీగా ఆస్తులు సంపాదించారు. వాళ్లు ఆకాశానికి ఎదిగారు తప్ప.. ప్రజలను పట్టించు కోలేదు. వరి పండించండి.. ప్రతి గింజ మేం కొంటాం. రూ. 16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో అందజేసిన తెలంగాణను.. కేసీ ఆర్ అప్పులపాలు చేశారు. డబు ల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని చెప్పి మోసం చేశారు. రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు అందజేశాం. వచ్చే ఏప్రిల్ లోపు నర్సంపేటకు 3,500 ఇళ్లు మంజూరు చేస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానిం చారు.

వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం..

'హైదరాబాద్ స్థాయిలో వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం. రేషన్ ఇవ్వాలంటే గజ్వేల్‌లో ఫాంహౌస్ రాసిచ్చినట్లుగా కేసీఆర్ ఫీలయ్యారు. కోటి పది లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. మూడు కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం. ఏపీ కంటే అధికంగా వడ్లు పండించిన రాష్ట్రం తెలంగాణ. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదన్నారు కానీ రైతులకు 24గంటల విద్యుత్ ఇస్తున్నాం. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో వరి పండించాలని చెప్పాం. ప్రపంచానికే పౌరుషాన్ని చాటిన వీరవనితలు సమ్మక్క - సారలమ్మ. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ విజయోత్సవాలు జరుపుకుంటున్నాం. ఏ ఊళ్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారో అక్కడే బీఆర్ఎస్ నేతలు ఓట్లు అడగాలి... మేము ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన దగ్గర ఓట్లు అడుగుతాం. తరతరాలుగా కుల వృత్తుల బతుకులు మార్చలేదు... చదువు ఒక్కటే పిల్లల భవిష్యత్తు మార్చుతుంది' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

ఆడబిడ్డలకు చీర, సారె అందజేస్తాం..

ఇరిగేషన్, ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యం ఇస్తాం. కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తాం. 18 ఏళ్లు పైబడిన ప్రతి ఆడబిడ్డకు చీరలు అందిస్తున్నాం. కోటిమంది ఆడబిడ్డలకు చీర, సారె అందజేస్తాం. ఇందిరమ్మ చీరలకు ఎంత ఖర్చయినా భరిస్తాం. త్వరలో మహిళల ఉత్పత్తులు ఆన్‌లైన్‌లోనూ అమ్మకాలు చేసేలా చర్యలు చేపడతాం. పేదబిడ్డలకు నాణ్యమైన చదువు అందించే బాధ్యత మాది. త్వరలోనే 40 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేస్తాం. నిరుద్యోగులు బాగా చదవండి.. ఉద్యోగాలు సాధించండి. గ్రామాల్లో రాజకీయ కక్షలకు యువత బలికావొద్దు. గ్రామాల్లో రూ.20 వేల కోట్లతో రోడ్లు వేస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

హిల్ట్ పాలసీ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, డిసెంబర్ 5: హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో ఇవాళ (శుక్రవారం) విచారణ జరిగింది. హిల్ట్ పాలసీపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్లు దాఖలు చేశారు. 9,292 ఎకరాల భూ కేటాయింపుల విషయంలో రూపొందించిన జీఓ నిబంధనలకు విరుద్ధంగా ఉందని హైకోర్టుకు ఆయన తెలిపారు. దీనిపై సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేయించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు.ఇప్పటివరకు ఉన్న రికార్డులను సీజ్ చేసి ఫోరెన్సిక్ ఆడిట్ చేయించాలని కోర్టుకు విన్నవించారు. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. వెంటనే రిప్లై ఫైల్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచార ణను డిసెంబర్ 29వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు.

రాజ్‌ఘాట్‌ను సందర్శించిన పుతిన్.. గాంధీజీ సమాధి వద్ద నివాళి



న్యూఢిల్లీ, డిసెంబర్ 5:రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ సమాధి వద్ద నివాళు లర్పించారు. పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అంతకు ముందు రాజ్ భవన్‌కు చేరుకున్న పుతిన్‌కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ, ఇతర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం త్రివిధ దళాల గౌరవ వందనం స్వీకరించారు పుతిన్.వ్లాదిమిర్ పుతిన్ పదోసారి ఇండియాకు వచ్చారు. గురువారం రాత్రి ఆయన ఢిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీ స్వయంగా విమానాశ్రయానికి వెళ్లి ఆయనకు స్వాగతం పలికారు. ఆ తర్వాత ఇద్ద రూ ప్రత్యేక విందులో పాలొన్నారు. 7 లోక్ కల్యాన్ మార్గ్ నివాసంలో పుతిన్‌కు మోదీ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తన ఫ్రెండ్ పుతిన్‌కు భగవద్గీత గ్రంథాన్ని మోదీ బహూకరించారు. రష్యన్ భాషలో తర్జుమా చేసిన గీతా పుస్తకాన్ని పుతిన్‌కు అందజేశారు. ఇవాళ పలు కీలక ఒప్పందాలపై ఇరు దేశాల నేతలు చర్చలు నిర్వహించనున్నారు.

పాన్ మసాలా తయారీ యునిట్లపై సెస్సు బిల్లుకు లోక్ సభ ఆమోదం

న్యూఢిల్లీ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);పాన్ మసాలా తయారీ యునిట్లపై సెస్సు విధించడానికి సంబంధించిన బిల్లును లోక్ సభ శుక్రవారం నాడు ఆమోదించింది. ఈ సెస్సు ద్వారా సేకరించే నిధిని జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, ప్రజారోగ్యాన్ని మెరుగు పరచడానికి వినియోగిస్తారు. ఆరోగ్య భద్రత, జాతీయ భద్రతా సెస్సు బిల్లు 2025 పై జరిగిన చర్చకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సమాధానం ఇచ్చారు. ప్రజారోగ్యం రాష్ట్రం అంశం కాబట్టి సెస్సును రాష్ట్రాలతో పంచుకుంటామని అన్నారు.

ఇండిగో సంక్షోభంపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:ఇండిగో ఫ్లైట్ సర్వీసులు పెద్దఎత్తున రద్దవుతుండటంతో తలెత్తిన సంక్షోభంపై కేంద్రం చర్యలకు దిగింది. ఇండిగో సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు నిర్ణయించినట్టు తెలిపింది. సంక్షోభానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

గత నాలుగైదు రోజులుగా ఇండిగో విమాన సర్వీసుల సామూహిక రద్దుతో తలెత్తిన సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ప్రభుత్వం నిర్ణయించినట్టు కేంద్ర విమానయాన శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇండిగో సర్వీసుల్లో ఎక్కడ పొరపాటు జరిగింది, ఇందుకు బాధ్యులెవరనేది దర్యాప్తులో గుర్తించి, అవరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. భవిష్యత్తుల్లో ఇలాంటి అంతరాయాలు తలెత్తకుండా, ప్రయాణికులకు కష్టం కలకుండా చూస్తామని వివరించింది. ప్రయా ణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేదని, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, పేషెంట్లు, ఇతరులు అర్జెంట్ అవసరాల కోసం ప్రయాణాలు సాగిస్తుంటారని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సి ఉంటుందని పేర్కొంది. ఫ్లైట్ సర్వీసులు శనివారం నుంచి తిరిగి ప్రారంభమవుతాయని అంచనా వేస్తున్నామని, మూడు రోజుల్లోగా పూర్తిగా పునరుద్ధిస్తామని తెలిపింది.

కాగా, నలుగురు సభ్యులతో కూడిన దర్యాప్తు కమిటీని కేంద్రం పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా ఇండిగో ఫ్లైట్స్‌కు కలిగిన తీవ్ర అంతరాయం, ఇందుకు దారితీసిన పరిస్థితులపై కమిటీ దర్యాప్తు చేసి నివేదికను 15 రోజుల్లోగా సమర్పించనుంది.

ఇందిరమ్మ ఇళ్లపై కీలక నిర్ణయం..!

హైదరాబాద్, డిసెంబర్ 5: రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి (ఓతినితిబబివతీ ఖనీనిణబీశ్రీవబితి నాతీతినితిలజీబజీ ఖీవటటఎ) వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. ఇవాళ(శుక్రవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని పేర్కొన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

గత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. రూరల్‌లో, అర్బన్‌లో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు కూడా త్వరలో శుభవార్త చెబుతామని పేర్కొన్నారు. ఒక విడతలోనే ఇళ్లు ఇచ్చి తాము చేతులు దులుపుకోమని చెప్పుకొచ్చారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టు మరోసారి మొట్టికాయలు

హైదరాబాద్ డిసెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగా ణ హైకోర్టు మరోసారి మొట్టికాయలు వేసింది. తమ ఉత్తర్వులు ఉన్న తర్వాత కూడా బతుకమ్మ కుంట పరిధిలోని కట్టడాలను ఎందుకు కూల్చివేశారని ప్రశ్నించింది.కోర్టు వివాదంలో ఉన్న బతుకమ్మకుంట పరిధిలోని స్థలం విషయంలో స్టేటస్ కో కొనసాగించాలని జారీచేసిన ఉత్తర్వులను ఉల్లంఘించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ పై ఏ సుధాకర్‌రెడ్డి దాఖలు చేసిన కోర్టు ధికరణ పిటిషన్‌పై జస్టిస్ మౌసమి భట్టా చార్య, జస్టిస్ బీఆర్ మధుసూ దన్‌రావులతో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం విచారణ జరిపింది. ఈ విచారణకు రంగ నాథ్ వ్యక్తిగతంగా హాజరయ్యా రు. ఈ పిటిషన్‌పై తొలుత అక్టోబర్ 31వ తేదీన విచారించిన హైకోర్టు.. కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోరాదో నవంబర్ 27వ తేదీన వ్యక్తిగతం గా హాజరై వివరణ ఇవ్వాలని రంగనాథ్‌కు ఆదేశాలు జారీ చేసింది. అయితే బాచుపల్లిలో అత్యవసర పనులు ఉన్నందున హాజరుకాలేకపోతున్నానని.. మినహాయింపు కోరుతూ రంగనా థ్ మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై నవంబర్ 27న విచారణ జరిపిన ధర్మాసనం రంగనాథ్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ ప్రత్యేక న్యాయ వాది స్వరూప్ ఊరిళ్ల వాదిస్తూ, రంగనాథ్ అధికారిక విధుల్లో పాల్గొనాల్సి ఉన్నందున విచార ణకు హాజరుకాలేదని చెప్పారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. 'రంగనాథ్ కోర్టు పట్ల చూపిన దయకు అభినందనలు' అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించింది. కోర్టు తలచుకుంటే ధికరణ చర్యలు ఉంటాయని, ఇదే కోర్టు హాల్లో ఉదయం నుంచి సాయం త్రం వరకు నిలబెట్టిస్తామని వార్నింగ్ ఇచ్చింది. కోర్టుకున్న అధికారాలను రంగనాథ్ మరచిపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ధర్మాసనం తేల్చి చెప్పింది. అలాంటి పరిస్థితులను రంగనాథ్ తెచ్చుకోవద్దని సూచిం చింది. డిసెంబర్ 5న జరిగే విచారణకు వ్యక్తిగతంగా రంగనా థ్ హాజరుకావాల్సిందేనని తేల్చి చెప్పింది. లేకపోతే నాన్ బెయిల్ బుల్ వారెంట్ జారీ చేస్తామని హెచ్చరించింది. ఈ క్రమంలో శుక్రవారం నాడు రంగనాథ్ వ్యక్తి గతంగా కోర్టుకు హాజరయ్యా రు.ఈ సందర్భంగా జస్టిస్ మౌస మీ భట్టాచార్య, జస్టిస్ బీఆర్ మధుసూదన్‌రావులతో కూడిన డివిజన్ బెంచ్ విచారిస్తూ.. తమ ఉత్తర్వులు ఉన్న తర్వాత కూడా ఎందుకు కూల్చారని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను ప్రశ్నిం చారు. దీనికి వ్యర్థాలనే తొలగిం చామని హైకోర్టుకి రంగనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా రంగనాథ్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన ధర్మాసనం.. తదుపరి విచారణను ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది.

ఆహ్వానం

ఉదయ సాహితి తెలంగాణ



7 డిసెంబర్ 2025 ఆదివారం ఉ॥ 9.30 గంటలకు

వేదిక : ఎన్.టి.ఆర్. ఆడిటోరియం, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి, హైదరాబాద్.

అందరూ ఆహ్వానితులే !

ఉదయ సాహితి - తెలంగాణ

ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు **శ్రీ దాస్యం సేనాధిపతి** గారి 70వ జన్మదినోత్సవ సందర్భంగా వెలువరించిన

అక్షర గీతం (సప్తతి సంచిక)

ఆవిష్కరణ సభ

ముఖ్య అతిథి : శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు గారు
మహబూబ్నగర్ మాజీ గవర్నర్

గ్రంథావిష్కర్త : డా. కె.వి. రమణాచారి గారు, ఐఏఎస్. లిటిరేటీ
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు

సభాధ్యక్షులు : డా. సుద్దాల అశోక్‌తేజ గారు, ప్రముఖ కవి,
జాతీయ ఉత్తమ సినీ గేయ పురస్కార గ్రహీత

సభా ప్రారంభకులు : శ్రీ అమరీన్‌సింగ్ తిలావత్ గారు - (దాస్యం బాల్యమిత్రులు)
ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ మంత్రివర్యులు

ప్రార్థనా గీతం : శ్రీమతి సావిత్రి రంజోల్డర్ గారు - నటి, ముంబై
సంపాదకులు-అక్షర గీతం

అక్షర గీతం సేవ్య వివరణ : శ్రీ శ్రీదాస్యం లక్ష్మయ్య గారు
రాష్ట్ర అధ్యక్షులు, ఉదయ సాహితి, తెలంగాణ
ప్రధాన సంపాదకులు, అక్షర గీతం

విశిష్ట అతిథులు : డా. ఏనుగు నరసింహారెడ్డి గారు
సంచాలకులు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
డా. నలిమెల భాస్కర్ గారు
బహుభాషావేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద అవార్డు గ్రహీత, కరీంనగర్.
శ్రీ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ గారు, జాయింట్ సెక్రటరీ,
మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాలు, తెలంగాణ

గౌరవ అతిథులు : డా. లక్ష్మంగీ వేణుగోపాల్ గారు
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, తొలి కాళోజీ పురస్కార గ్రహీత
డా. నామోజు బాలాచారి గారు
కార్యదర్శి, తెలంగాణ సాహిత్య అకాడమీ
శ్రీ బైస దేవదాస్ గారు, సంపాదకులు, నేటి నిజం

ఆత్మీయ అతిథులు - అభినందన సందేశాలు :
ఆచార్య మసన చెన్నప్ప గారు, ప్రముఖ సాహితీవేత్త
శ్రీ మౌనశ్రీ మల్లిక్ గారు, ప్రముఖ కవి, ఉత్తమ సినీ గేయ రచయిత
శ్రీ సంకొండ కోటంరాజు గారు, శ్రీ సరస్వతీ విద్యానికేతన్, సీనియర్ కార్యకర్త
డా. దాస్యం విజయ కుమార్, ప్రముఖ వైద్యులు, (దాస్యం సోదరులు)-నర్సుల్.
శ్రీమతి లయుంరంపూడి శ్రీలక్ష్మి గారు, అక్షర యూత్, వృద్ధసేవాసంస్థలు
శ్రీ లక్ష్యముల దయాకర్ గారు, శాతవాహన ట్రైన్డ్ ఎడిటర్-అదిలాబాద్.
మేజర్ శ్రీ రేళ్ల సంజీవ్ గారు, అసిస్టెంట్ ప్రొఫెసర్, కరీంనగర్.
శ్రీ కొత్త అనిల్ కుమార్ గారు, సాహితీ గౌతమి ప్రధాన కార్యదర్శి, కరీంనగర్.

పుస్తక పరిచయం : శ్రీమతి ఘాజిపాశ అరుణ గారు, ప్రముఖ కవయిత్రి, రచయిత్రి

తొలి ప్రతి స్వీకర్త : శ్రీ అత్మాపురం వేణుమాధవ్ గారు, చాణక్య శ్రీవైష్ణవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు

సభా సమన్వయం : డా. పాలడ్డి రంగయ్య గారు, ప్రముఖ కవి, రచయిత,
రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉదయసాహితి, తెలంగాణ.

వందన సమర్పణ : శ్రీమతి మూర్తి శ్రీదేవి గారు, సంపాదకురాలు-అక్షరగీతం, రాష్ట్ర మహిళా కార్యదర్శి, ఉసాసె.

ఆహ్వానించువారు :
రమాదేవి కులకర్ణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉసాసె పులిమళ్ల సుందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉసాసె
డా. తులసి వెంకట రమణాచార్యులు, రాష్ట్ర సహకార కార్యదర్శి, ఉసాసె లక్ష్మీ పద్మజ దుగ్గరాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఉసాసె.

మహా మేధావి మన డా॥ బి ఆర్ అంబేద్కర్

(06 డిసెంబర్ "డా: బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి" సందర్భముగా)

స్వతంత్ర భారత చరిత్రలో డా: బి. ఆర్. అంబేద్కర్ అధ్యాయం సువర్ణాక్షరాలతో లిఖించబడి సుస్థిర స్థానాన్ని ఆక్రమించింది. ఆయన జననం, నిర్యాణం మరువలేనివి. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891 రోజు జన్మిస్తే, 06 డిసెంబర్ 1956 రోజు తుది శ్వాస విడిచారు. 1928లో సాధారణంగా ప్రారంభమైన డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ జయంతిని నేడు దేశ విదేశీ స్థాయిలో "భామ్ జయంతి" లేదా "సమానత్వ దినం" పేరుతో కూడా భారీ స్థాయిలో నిర్వహించడం సముచితంగా ఉన్నది. బలహీన వర్గాలకు చెందిన అంబేద్కర్ తన జీవితకాలంలో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగి ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలిచారు.

డాక్టర్॥ బి ఆర్ అంబేద్కర్ బాల్యం, విద్యాభ్యాసం:

14 ఏప్రిల్ 1891 రోజున మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇండోర్ సమీప మోహ్ గ్రామంలోని దళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ స్వతంత్ర భారత చరిత్రలో చెరగని సంతకం చేసే స్థాయికి ఎదిగారు. చిన్నతనం నుంచే పాఠశాలలో కుల వివక్ష ఎదుర్కొంటూనే అత్యంత చురుకైన విద్యార్థిగా ఎదుగుతూ, ముంబాయి ఎల్ఫిన్‌స్టన్ కాలేజీలో చదివి, అమెరికన్ కొలంబియా విశ్వవిద్యాలయం, యూకె లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో రెండు డాక్టరేట్లు పొందిన తొలి దళిత భారతీయుడిగా కీర్తి గడించారు.

భారత రాజ్యాంగ పితామహుడు:

భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా అందించిన విశిష్ట సేవలతో పాటు జూరిస్టుగా, రచయితగా, రాజకీయ నాయకుడిగా, ఎకానమిస్ట్‌గా, సామాజిక కార్యకర్తగా, ముంబాయి లా కళాశాల ప్రిన్సిపల్‌గా, ప్రొఫెసర్‌గా డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యం, అభినందనీయం. స్వతంత్ర భారత తొలి కెబినెట్‌లో న్యాయ శాఖమంత్రిగా తన ముద్రను పరిచయం చేసిన అంబేద్కర్ సామాజిక సేవకుడిగా కుల వివక్ష, అంటరానితనం, దళిత అణగారిన వర్గాల మహిళలకు విద్య ద్వారా సాధికారత సాధన, సామాజిక సమానత్వ సాధన, మానవ హక్కుల పరిరక్షణ లాంటి పలు ఉద్యమాలను ముందుండి నడిపారు. 29 ఆగష్టు 1947న భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా నియమింపబడిన అంబేద్కర్ రాజ్యాంగ రచన పూర్తి చేసి 26 నవంబర్ 1949న నాటి రాజ్యాంగ అసెంబ్లీ అంగీకారం తెలపడం, అది 26 జనవరి 1950 నుంచి అమలులోకి రావడం మనకు తెలుసు. 05 డిసెంబర్ 1956 రోజు నిర్యాణం చెంది భారతీయుల్ని కన్నీటి ధారలకు కారణం అయ్యారు. 1990లో మరణానంతరం భారత రత్న పురస్కారం పొందిన అంబేద్కర్ మేధో సంపత్తి అపారం.

అసాధారణ సామాజిక కార్యకర్త అంబేద్కర్:

భీమ్ వర్ధంతి గడియల్లో అంబేద్కర్ చేసిన సామాజిక విలక్షణ కృషికి ప్రతిరూపంగా సామాజిక సమన్యాయం, పౌర స్వేచ్ఛ పరిరక్షణ, సోదరభావం, మానవ హక్కుల సంరక్షణ లాంటి అంశాలను సుసాధ్యం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసి "బాబా సాహెబ్" అంటూ గౌరవంగా పిలువబడ్డారు బ్రాహ్మణ సమాజానికి వ్యతిరేకంగా సమానత్వ సాధనలో భాగంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేయడానికి "బహిష్కృత్ హితకరిని సభ" అనే కులరహిత సమాజ స్థాపన ఉద్యమానికి నాయకత్వం వహించారు. దేవాలయాల్లో ప్రవేశాల నిషేధాలు, పూజారుల ప్రవర్తనకు వ్యతిరేకంగా గళం విప్పడం, కుల వ్యవస్థను ఎదిరిస్తూ మానవ హక్కుల స్థాపనకు ఎనలేని కృషి చేశారు. మోధావిగా పలు గ్రంథాలను రచించిన అంబేద్కర్ చొరవతో పని గంటలను 12 నుంచి 8 గంటలకు కుదించడం, ఆర్‌బిఐ స్థాపనకు కూడా పునాదులు వేయగలిగారు.

అంబేద్కర్ రచించిన ఆత్మకథను తన పూర్వ సంస్థ కొలంబియా విశ్వవిద్యాలయం పాఠ్యాంశంగా కూడా తీసుకోవడం తన స్థాయిని రుజువు చేస్తున్నది. ప్రఖ్యాత లండన్ మ్యూజియంలో కార్ల్ మార్క్స్ విగ్రహ సమీపాన అంబేద్కర్ విగ్రహం కూడా ఏర్పాటు చేయడం ఆయన చేసిన అపార కృషికి తార్కాణం. కుల వివక్ష కోరలు చాచిన కాలంలో క్షణ క్షణం వివక్షను ఎదుర్కొంటూనే, చదువుపై ఏకాగ్రత పెట్టి ఆర్థికశాస్త్రంలో అత్యున్నత స్థాయి విద్యను అర్జించి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని గడించిన అంబేద్కర్ జీవితం ప్రపంచ యువతకు నిత్యం దారి దీపంగా నిలుస్తున్నది, పేద యువతకు ప్రేరణను

-డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

జాతీయ ప్రాధాన్యత గల 3,685 ప్రాచీన స్మారక చిహ్నాలు, పురావస్తు ప్రదేశాల పరిరక్షణ, నిర్వహణను చేపట్టిన ఏఎస్ఐ

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:విదేశాల నుంచి 1976 మొదలు ఇప్పటివరకు మొత్తం 655 పురాతన వస్తువులను తిరిగి తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా 3,685 జాతీయ ప్రాధాన్యత గల ప్రాచీన స్మారక చిహ్నాలు, పురావస్తు స్థలాల సంరక్షణ, నిర్వహణ పనులను భారత పురావస్తు సంస్థ (ఏఎస్ఐ) చేపడుతోంది. వీటిలో తాగునీరు, మరుగుదొడ్లు, మార్గాలు, ల్యాండ్ స్కేప్ వంటి సౌకర్యాలను కల్పిస్తారు. ఈ స్మారక చిహ్నాలు, స్థలాల నిర్వహణ నిరంతర ప్రక్రియ. అవసరం, వనరుల లభ్యత ఆధారంగా ఈ ప్రక్రియ జరుగుతుంది.

జాతీయ స్మారక చిహ్నాలు, పురాతన వస్తువుల మిషన్‌ను 2007లో ఏర్పాటు చేయగా, అది 11,406 వారసత్వ కట్టడాలు ప్రదేశాలు, 12,46,211 పురాతన వస్తువులకు సంబంధించి డేటాను నవోదు చేసి, ప్రచురించింది. ప్రచురితమైన ఈ డేటా ఎన్ఎంఎంఏ వెబ్‌సైట్ lllll.nlaaj.nithi.in లో అందుబాటులో ఉంది. భారత సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించటం, అభివృద్ధి చేయటం, భారత సాంస్కృతిక వారసత్వ ప్రచారానికి పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) పద్ధతిలో అదనపు వనరుల సమీకరణే లక్ష్యంగా ఛారిటబుల్ ఎండోమెంట్ చట్టం-1890 ద్వారా జాతీయ సాంస్కృతిక నిధి (ఎన్‌సీఎఫ్)ని ట్రస్టుగా 1996లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఎన్‌సీఎఫ్‌కి విరాళాలు అందించే దాతలు, సంస్థలు.. ఏదైనా స్మారక చిహ్న పరిరక్షణ, సౌకర్యాల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలను సూచించవచ్చు. పరిరక్షించిన స్మారక చిహ్నాల నిర్వహణను భారత పురావస్తు సంస్థ (ఏఎస్ఐ) చూస్తుంది. దాతృత్వ సంస్థలన్నీ ఎన్‌సీఎఫ్, ఏఎస్ఐ నిబంధనలకు లోబడి ఉంటాయి.

కేంద్ర ప్రభుత్వ రక్షణలో ఉండే పురాతన కట్టడాలకు పీపీపీ విధానంలో ఎన్‌సీఎఫ్ ఆమోదించిన ప్రాజెక్టుల పురోగతిని ఏఎస్ఐ, దాత, ఎన్‌సీఎఫ్ భాగస్వామ్య ప్రాజెక్టు అమలు కమిటీ పర్యవేక్షిస్తుంది.

కేంద్ర ప్రభుత్వ రక్షిత స్మారక చిహ్నాల పరిరక్షణకు కార్పొరేట్ సంస్థలు, పీఎస్‌యూలు, లాభాపేక్ష లేని సంస్థల వంటి ప్రైవేటు సంస్థలను అనుమతించటానికి ఎలాంటి పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించలేదు.

ఈ సమాచారాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర షెకావత్ ఇవాళ రాజ్యసభలో లిఖితపూర్వకంగా అందించారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీలో చేరిక



హైదరాబాద్, డిసెంబర్ 5:సౌన్ మండల కేంద్రానికి చెం దిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయ కులు దాసరి శ్రీనివాస్, సొండి గంగయ్య లు ఆ పార్టీకి రాజీనా మా చేసి బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మండల నాయకులు డా.నరేష్, బోనగిరి నర్సయ్య, సంతోష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌ను కలుపుతూ నదుల అనుసంధాన ప్రాజెక్టులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:నీటి కొరతను అధిగమించేందుకు, దేశవ్యాప్తంగా సాగు నీటి సౌకర్యాలను విస్తరించేందుకు భారత ప్రభుత్వం రూపొందించిన జాతీయ దృక్పథ ప్రణాళిక (ఎన్పీపీ) క్రింద మొత్తం 30 నదుల అనుసంధాన (ఐఎల్ఆర్) ప్రాజెక్టులను గుర్తించారు. ఈ ఎన్పీపీ పరిధిలో ఐఎల్ఆర్ ప్రాజెక్టులను అమలు చేసే బాధ్యతను నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎన్డబ్ల్యూడీఏ) కు అప్పగించారు. వీటిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కలుపుతూ ఏడు ఐఎల్ఆర్ ప్రాజెక్టులు ఉన్నాయి. (వాటి వివరాలు పట్టికలో ఉన్నాయి.)వీటిలో గోదావరి (పోలవ రం) - కృష్ణ (విజయవాడ) లింక్ ప్రాజెక్టు 1980 లో రూపొం దించిన జాతీయ దృక్కోణ ప్రణాళి కలోని ద్వీపకల్ప భాగం కింద ఉన్న లింక్ ప్రాజెక్టులలో ఒకటి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సాధ్యాసాధ్యాల నివేదికను ఎన్ డబ్ల్యూ డీఏ సెప్టెంబర్ 1999లో తయారు చేసింది. అనంతరం, ఈ లింక్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇందిరా సాగర్ పోలవరం ప్రాజెక్టు కింద చేపట్టింది. దీని సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను 2005లో సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) కి సమర్పించింది. కుడి ప్రధాన కాల్వ ద్వారా 4666 ఎంసిఎమ్ నీటిని మళ్లించేందుకు సంబంధించిన డీపీఆర్ ను 2009లో ఆమో దించారు.ఆంధ్రప్రదేశ్ విభజన తరువా త, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం ప్రకటిం చిన పోలవరం నీటిపారుదల జాతీయ ప్రాజెక్టులో భాగంగా ఈ లింక్ పోలవరం ప్రాజెక్టు అథారిటీ పరిధిలోకి వచ్చింది. లింక్ కెనాల్ లో నీటి కనెక్టివిటీని ఏర్పాటు చేశారు. లిఫ్ట్ ఏర్పాట్ల ద్వారా కాలువను తాత్కాలికంగా ప్రారం భించారు.ఈ ప్రాజెక్టు మినహా, జాతీ య దృక్పథ ప్రణాళిక కింద ఆం ధ్రప్రదేశ్ కు సంబంధం ఉన్న మరే ఇతర ఐఎల్ఆర్ ప్రాజెక్టు ఇంకా అమలు దశకు చేరు కోలేదు.గోదావరి (పోలవరం)-కృష్ణా (విజయవాడ) లింక్ ప్రాజెక్టును కూడా కలిగి ఉన్న పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు (పీఐపీ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు జరుగుతోంది. ఇది భారత ప్రభుత్వం నుంచి నిరంతర ఆర్థిక సహాయాన్ని పొందుతోంది. 2014-2024 మధ్య రాష్ట్ర ప్ర భుత్వానికి రూ.15,146 కోట్లను రీ ఎంబరమెంట్ నిధులుగా చెల్లి ంచారు. ఈ ప్రాజెక్టును సకాల ంలో పూర్తి చేయడానికి వీలుగా రూ.12,157 కోట్ల అదనపు కేంద్ర సహాయంతో సహా రూ.30,436 కోట్ల సవరించిన వ్యయ అంచనా ను భారత ప్రభు త్వం ఆమోదిం చింది. పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇప్పటి వరకు అందిం చిన మొత్తం కేంద్ర సహాయం / ఆర్థిక సహాయం రూ.20,658 కోట్లు.

చిరుత సంరక్షణ కార్యక్రమం పునఃప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: చిరుత సంరక్షణ కార్యక్రమాన్ని పునఃప్రారంభించడం వన్య ప్రాణి సంరక్షణ విషయంలో మన నిబద్ధతను ఎలా చాటిచెబు తున్నదీ వివరిస్తూ కేంద్ర మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ రాసిన వ్యాసాన్ని ప్రజలతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పంచుకున్నారు. దేశంలో చిరుత సంతతి వృద్ధికావడం ఎంతో ప్రోత్సాహకరంగా ఉందని శ్రీ మోదీ అన్నారు. "భారత్‌లో ఒక ఆడ చిరుత 5 కూనలకు జన్మనివ్వడం.. చిరుతలు భారతీయ వాతావరణానికి పూర్తిగా అలవాటు పడ్డాయనడానికి ప్రబల నిదర్శనం" అని శ్రీ మోదీ అన్నారు.

కేంద్ర మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్‌కు శ్రీ మోదీ సమాధానమిస్తూ "దేశంలో చిరుతల సంతతి పెరుగుతూ ఉండడం ఎంతో ఉత్సాహాన్నిస్తోంది. భారత్‌లో పుట్టిన ఒక ఆడ చిరుత 5 కూనలకు జన్మనివ్వడం.. చిరుతలు పూర్తి స్థాయిలో భారతీయ వాతావరణానికి అలవాటు పడ్డాయనడానికి ప్రబల నిదర్శనం. దేశంలో మళ్లీ చిరుతలను పెంచే కార్యక్రమం.. వన్య ప్రాణుల సంరక్షణ విషయంలో మన నిబద్ధతను ఎలా చాటిచెబుతున్నదీ కేంద్ర మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ తన వ్యాసంలో వివరించారు" అని పేర్కొన్నారు.

'మేరా గావ్-మేరీ ధరోహర్' కార్యక్రమం కింద సాంస్కృతిక గుర్తింపు నిమిత్తం 6.38 లక్షల గ్రామాల ఎంపిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:దేశ వ్యాప్తంగా సాంస్కృతిక గుర్తింపు నిమిత్తం 'మేరా గావ్-మేరీ ధరోహర్' (ఎంజీఎండీ) కార్యక్రమం కింద 6,38,365 గ్రామాలను గుర్తించగా, ఇప్పటిదాకా 6,23,449 గ్రామాల సమాచారాన్ని సాంస్కృతిక మంత్రిత్వశాఖ సంబంధిత పోర్టల్‌లో అప్‌లోడ్ చేసింది.

ఈ పత్రాల రూపకల్పన కార్యకలాపాల్లో భాగంగా మౌఖిక సంప్రదాయాలు, నమ్మకాలు, ఆచారాలు, చారిత్రక ప్రాధాన్యం, కళా రూపాలు, వారసత్వ ప్రదేశాలు, సంప్రదాయ ఆహారం, ప్రముఖ కళాకారులు, ఉత్సవాలు, పండుగలు, సంప్రదాయ దుస్తులు, ఆభరణాలు, స్థానిక విశేషాలు సహా స్పష్ట, అస్పష్ట సాంస్కృతిక అంశాలను విస్తృత శ్రేణిలో నమోదు చేశారు.స్థానిక సంప్రదాయాలు, ఆచా రాలు సహా వారసత్వ ఆస్తులను గుర్తించే ప్రామాణిక, గ్రామ-స్థాయి సాంస్కృతిక అంశాల సృష్టి ద్వారా గ్రామీణ గుర్తింపును బలోపేతం చేయడానికి 'ఎంజీఎండీ' కార్యక్రమం దోహదం చేస్తుంది. అలాగే తన పోర్టల్ ద్వారా సామాజిక నేతృత్వంలోని పత్రాల నమోదు, క్రౌడ్-సోర్స్ ధ్రువీకరణకు శ్రీకారం చుట్టడం ద్వారా సామాజిక భాగస్వామ్యాన్ని కూడా ప్రోత్సహిస్తుంది. సాంస్కృతిక సాముదాయక అభివృద్ధి, వారసత్వ పర్యాటకం, సంప్రదాయ నైపుణ్యాల ప్రోత్సాహం దిశగా ప్రణాళికకు ఒకే జాతీయ పోర్టల్‌లో నిర్మాణాత్మక సాంస్కృతిక సమాచార లభ్యత తోడ్పడుతుంది. తద్వారా సుస్థిర జీవనోపాధి కల్పన, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది.

కేంద్ర సాంస్కృతిక-పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిస్తూ ఈ సమాచారం వెల్లడించారు.

ఆహార ఉత్పత్తులపై నిషేధం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలోని ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి అందిన సమాచారం ప్రకారంభారత్ దిగుమతి చేసుకునే ఆహారాన్ని కస్టమ్స్ ప్రవేశ కేంద్రాల వద్ద ధ్రువపత్రాల పరిశీలన, దృశ్య తనిఖీ, నమూనాల సేకరణ, పరీక్షల ద్వారా పరిశీలించి, ఆహార భద్రతా చట్టాలు, నిబంధనల ప్రకారం భద్రతా, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నదీ లేనిదీ నిర్ధారిస్తారు. అనంతరం పిల్లలతో సహా అందరూ వినియోగించుకోవటానికి సురక్షితమైన, ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులోకి వస్తుంది. ఇతర దేశాల్లో నిషేధించిన ఆహార ఉత్పత్తుల జాబితా మాత్రం ఎఫ్ఎస్ఎస్ఏఐ వద్ద అందుబాటులో లేదు.

వివిధ ఆహార ఉత్పత్తుల్లో వినియోగించేందుకు అనుమతించిన పదార్థాలను ఫుడ్ సెఫ్టీ, స్టాండర్డ్స్ (ఆహార ఉత్పత్తుల ప్రమాణాలు, మిశ్రమానికి వినియోగించే ఆహారాలు) రెగ్యులేషన్-2011 అనుబంధం-ఏ నిర్దేశిస్తుంది. ఆహారంలో కలిపే పదార్థాలు, రుచి కోసం కలిపే పదార్థాలు, తయారీ ప్రక్రియపై శాస్త్రీయ కమిటీ నిర్వహించిన అంచనాల ఆధారంగా ఆహారంలో కలిపే పదార్థాల వినియోగానికి అనుమతి లభిస్తుంది. ఆహారంలో కలిపే పదార్థాల (ఫ్లేవరింగ్ ఏజెంట్లు మినహా) నిషేధిత జాబితా అందుబాటులో లేదు.

తపాలా కార్యాలయాల ఆధునికీకరణ

దేశవ్యాప్తంగా తపాలా కార్యాలయాల్లో ఐపీపీబీ సేవలు.. ఐపీపీబీ కోర్ బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:ఐటీ ఆధునికీకరణ ప్రాజెక్టు 2.0లో భాగంగా, ఆధునిక తపాలా సాంకేతికత (ఏపీటీ) వేదికను తపాలా విభాగం (డీఓపీ) విజయ వంతంగా ప్రారంభించింది. ఈ వేదిక దేశీయంగా రూపొందించిన, క్లౌడ్ ఆధారిత డిజిటల్ వేదిక. దీనిని పోస్టల్ టెక్నాలజీ ఎక్స్‌లెన్స్ సెంటర్ (సీఈపీటీ)లో తయారు చేసి, మేఘ్‌రాజ్ 2.0 క్లౌడ్‌లో అందుబాటులో ఉంచారు. ఏపీటీని ఎప్పటికప్పుడు పెరుగుతున్న వినియోగదారు ఆకాంక్షలకు తగ్గట్టు మార్పులూ చేర్పులూ చేయడానికి అనుకూలంగా ఉండేదిగానూ, లోడ్ ఎక్కువైనా తీసుకొని పరిష్కరించేదిగానూ తీర్చిదిద్దారు. దీనికి దేశంలో 23 పోస్టల్ సర్కిళ్ల పరిధిలోని దాదాపు ఒక లక్షా డెబ్భయ్ వేల కార్యాలయాలను అనుసంధానం చేశారు. గత ఆగస్టు 4న సేవలు ప్రారంభమైయ్యాయి. బ్రాంచి పోస్టాఫీసులకు ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్లను అందించారు. సేవల అందజేత, మెరుగైన సంధానంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారుల అవగాహనను దృష్టిలో పెట్టుకొని ఈ స్మార్ట్‌ఫోన్లలో మొబైల్ డిజిటల్ రూరల్ ఎంటంప్రైజ్ అప్లికేషన్ (డీఆర్ఈఏఎమ్)ను అనుసంధానించారు. కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్‌లో భాగంగా, 25022 డిపార్ట్‌మెంటల్ పోస్టాఫీసులను నెట్‌వర్క్‌తో కలిపారు.

ఇంటింటికీ బ్యాంకింగ్ సేవలందించడానికి పోస్ట్‌మన్లతో పాటు గ్రామీణ్ డాక్ సేవకులకు స్మార్ట్ ఫోన్లనూ, బయోమెట్రిక్ పరికరాలనూ అందజేశారు. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ (ఐపీపీబీ) సాయంతో ఆర్థిక సేవల పరిధిని డీఓపీ విస్తరించింది. ఈ ఆర్థిక సేవల్లో.. ఖాతాను మొదలుపెట్టడం, ఆధార్ సాయంతో పనిచేసే చెల్లింపు వ్యవస్థ (ఏఈఎపీఎస్), డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (డీఎల్సీ), మూడో పక్షం ద్వారా బీమా సేవలు, పోస్టాఫీస్ పొదుపు ఖాతా లింకేజీ, క్రెడిట్ రెఫరల్ సదుపాయం, ఆధార్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్ వంటి వాటితో పాటు, 5 ఏళ్ల కన్నా తక్కువ వయసు ఉన్న బాలలకు ఆధార్ నమోదు సేవ వంటివి ఉన్నాయి. దేశం నలుమూలలా తపాలా కార్యాలయాలన్నీ ఐపీపీబీ సేవల్ని అందిస్తున్నాయి. ఇవి ఐపీపీబీ కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (సీబీఎస్)తో కూడా ముడిపడి ఉంటాయి.ఈ సమాచారాన్ని రాజ్యసభలో ఈ రోజు ఒక ప్రశ్నకు కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ రాతపూర్వకంగా ఇచ్చిన ఒక సమాధానంలో తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం చేయాలి

-శ్రీశైలంలో ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

-ఏర్పాట్లపై అధికారులతో ప్రాథమిక సమావేశం

శ్రీశైలం డిసెంబర్ 4:నంద్యాల జిల్లాలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలోని క్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లపై ఈ రోజు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఫిబ్రవరి 15వ తేదీన మహాశివరాత్రి పండుగ నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలు జరిగే ఈ 11 రోజులపాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై కార్యనిర్వహణాధికారియం. శ్రీనివాసరావు, దేవస్థానం యూనిట్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షకులు, మరియు వైదికకమిటీతో ప్రాథమిక సమావేశాన్ని నిర్వహించారు. విభాగాల వారిని ఆదేశించారు.

సమావేశంలో ముందుగా గత సంవత్సరపు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై రూపొందించిన డాక్యుమెంటరీ ప్రదర్శించారు. కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ జిల్లాయంత్రాంగం, ధర్మకర్తల మండలి సహాయ సహకారాలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది అందరు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఉద్యోగి కూడా భక్తుల సౌకర్యాల పట్ల పూర్తి శ్రద్ధవహించాలన్నారు. ముఖ్యంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్ని అధికారులు పర్యవేక్షకులు, మరియు వైదికకమిటీతో ప్రాథమిక సమావేశాన్ని నిర్వహించారు. విభాగాల వారిని ఆదేశించారు.

జనరల్ ఆసుపత్రి పరిశీలన

బోధన్,డిసెంబర్ 5: బోధన్ పట్టణంలో లైన్స్ క్లబ్ ఏర్పాటు చేయనున్న జనరల్ ఆసుపత్రిని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శుక్రవారం సుదర్శన్ రెడ్డి పరిశీలించారు.

పేదలకు సేవలందించే విధంగా ఏర్పాటు చేస్తున్న జనరల్ ఆసుపత్రికి ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఫీజుల వసూళ్లను రోగులు తట్టుకోలేకపోతున్నారని వివరించారు. ఫీజుల దృష్టితో కాకుండా సేవా దృక్పథంతో ఆసుపత్రి ఏర్పాటు చేయడం పట్ల ఆయన అభినందించారు. ఆసుపత్రిలో చేపట్టబోయే వైద్య సహాయంపై లైన్స్ ప్రతినిధులు సుదర్శన్ రెడ్డికి వివరించారు. లైన్స్ ప్రతినిధులు బసవేశ్వర రావు, కొడాలి కిషోర్, నరసింహారెడ్డి, తదితరులున్నారు

"యువభారతి" సాహితీ సాంస్కృతిక సంస్థ
రస వాహిని మరియు ఐ.ఐ.ఎం.సి. కళాశాల
సంయుక్తాధ్వర్యంలో

"తెలుగు వెలుగు" సమాఖ్య కార్యక్రమాలు - పదునాలుగవ సమావేశం
డా. రాధశ్రీ గారు రచించిన "సల్లగుట్ల శ్రీహరి కూర్మనాథ స్మామి శతకము"
మరియు చిలకమర్తి వారి "గయోపాఖ్యానం" నాటకంపై ప్రసంగం

తేది : ఆదివారం, 7 డిసెంబర్ 2025 సమయం : సాయంత్రం 6.00 గంటలకు
వేదిక : ఐ.ఐ.ఎం.సి. కళాశాల సభా ప్రాంగణం, Adj. Telephone Bhavan & Bajaj Electronics, లక్డికాపూల్, హైదరాబాద్.

సభాధ్యక్షులు : ఆచార్య వంగపల్లి విశ్వనాథం గారు
వ్యవస్థాపక సమావేశకర్త, యువభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ
ముఖ్య అతిథి, గ్రంథావిష్కర్త : ఆచార్య ఎల్లూరి శివారెడ్డి గారు
పూర్వ ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం
గ్రంథ కర్త : డా. రాధశ్రీ గారు
అధ్యక్షులు, "రస వాహిని"
గ్రంథ సమీక్షకులు : డా. ఆచార్య ఫణీంద్ర గారు
అధ్యక్షులు, "యువభారతి" సాహితీ సాంస్కృతిక సంస్థ
ప్రధాన వక్త : డా. సంగనభట్ల నర్సయ్య గారు
పూర్వ ప్రొఫెసర్లు, శ్రీ లక్ష్మీనరసింహ సంస్కృతాంధ్ర కళాశాల, ధర్మపురి
(అంశం : చిలకమర్తి వారి "గయోపాఖ్యానం" నాటక వైశిష్ట్యం)

సాహిత్యాభిమానులందరికి ఇదే మా ఆహ్వానం
సమయ పాలన మన క్రమశిక్షణ
SCAN FOR LOCATION

జీడిగుంట వెంకట్రావు, కార్యదర్శి, యువభారతి
కె. అమృత లక్ష్మి, కార్యదర్శి, రస వాహిని
కూర రఘువీర్, ప్రిన్సిపాల్, ఐఐఎంసి కళాశాల

పాస్‌పోర్టు ధ్రువీకరణ రికార్డు ఇక డిజిలాకర్‌లో..ప్రజల సౌలభ్యం, భద్రతే లక్ష్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతికత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ ఇ-గవర్నెన్స్ డివిజన్ (ఎన్ఈజీడీ) పౌర సేవలను మెరుగుపరిచడంలో భాగంగా ఓ కీలక ప్రకటన చేసింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహకారంతో.. పాస్‌పోర్ట్ ధ్రువీకరణ రికార్డు (పీవీఆర్)ను డిజిలాకర్ వేదికపై అందుబాటులోకి తెస్తున్నట్టు పేర్కొన్నది. డిజిటల్ పత్రాలు, సర్టిఫికెట్లను జారీ చేయడానికి, భద్ర పరచడానికి, పంచుకోవడానికి అవకాశం కల్పించే సురక్షిత, క్లౌడ్ ఆధారిత వేదిక డిజిలాకర్. డిజిటల్ ఇండియాలో భాగంగా దీన్ని అమలు చేస్తున్నారు.

పత్రాల నిర్వహణను ప్రజలకు సులభతరం చేయడం, కాగితపు ధ్రువీకరణ పత్రాలపై ఆధారపడడాన్ని తగ్గించడం ద్వారా.. డిజిటల్ ఇండియా దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో ఈ చర్య కీలక ముందడుగు కానుంది. ఈ ఏకీకరణ ద్వారా.. పాస్‌పోర్టు ధ్రువీకరణ రికార్డులు ఇకపై డిజిలాకర్ వ్యవస్థలో సురక్షితంగా అందుబాటులో ఉంటాయి. వాటిని అందులో భద్రపం చుకోవచ్చు, షేర్ చేయొచ్చు.. అలాగే డిజిలాకర్‌లోనే డిజిటల్‌గా ధ్రువీకరించనూ వచ్చు. భౌతిక పత్రాల అవసరం లేకుండా, నేరుగా కార్యాలయాలకు వెళ్లనవసరం లేకుండా, పౌర కేంద్రీకృత సేవలందించడాన్ని ఇది ప్రోత్సహిస్తుంది.

విజయవంతంగా ధ్రువీకరణ పూర్తయిన అనంతరం.. పౌరులు తమ డిజిలాకర్ ఖాతాలోని 'ఇష్యూడ్ డాక్యుమెంట్స్' విభాగంలో తమ పాస్‌పోర్టు ధ్రువీకరణ రికార్డులు సురక్షితంగా, విశ్వసనీయంగా, డిజిటల్ ధ్రువీకరణకు అనుకూలంగానూ ఉంటాయి.

డిజిలాకర్‌లో పాస్‌పోర్టు ధ్రువీకరణ రికార్డు (పీవీఆర్) అందుబాటులోకి రావడంతో పౌరులకు అనేక ప్రయోజనాలున్నాయి:

సౌలభ్యం, అన్ని సమయాల్లో అందుబాటులో: ధ్రువీకరణ విజయవంతంగా పూర్తయిన తర్వాత, పౌరులకు తమ డిజిలాకర్ ఖాతాలోని 'ఇష్యూడ్ డాక్యుమెంట్స్' విభాగంలో పాస్‌పోర్ట్ ధ్రువీకరణ రికార్డులు సజావుగా అందుబాటులోకి వస్తాయి. వాటిని తిరిగి పొందడం కూడా సాధ్యపడుతుంది. ఇందుకోసం కాగితపు పత్రాలను తీసుకెళ్లాల్సిన అవసరం లేదు.. వెబ్ పోర్టల్ లేదా మొబైల్ అప్లికేషన్ రెండింటి ద్వారా ఇది అందుబాటులో ఉంటుంది.వేగవంతమైన ప్రక్రియలు, రాతపని తగ్గడం: పాస్‌పోర్టు ధ్రువీకరణ రికార్డు (పీవీఆర్) డిజిటల్‌గా అందుబాటులోకి రావడం.. ప్రయాణం, ఉద్యోగాల వంటి అంశాల్లో ధ్రువీకరణ సంబంధిత ప్రక్రియలనూ, అలాగే నియమ పాలననూ విశేషంగా క్రమబద్ధీకరిస్తుందని భావిస్తున్నారు. తద్వారా రాతపని తగ్గడంతోపాటు.. ప్రజలకూ, ధ్రువీకృత పాస్‌పోర్టు రికార్డులపై ఆధారపడిన సంస్థలకూ సమయం ఆదా అవుతుంది.

సురక్షిత, తారుమారు చేయలేని, ప్రామాణిక రికార్డులు: డిజిలాకర్ ద్వారా అందుబాటులో ఉన్న పాస్‌పోర్టు ధ్రువీకరణ రికార్డులు (పీవీఆర్) సంబంధిత ప్రభుత్వ వ్యవస్థల ద్వారా నేరుగా డిజిటల్ రూపంలో జారీ అవుతాయి. డిజిలాకర్ సురక్షిత నిర్మాణానికి అనుగుణంగా.. ప్రామాణికంగా, సమగ్రంగా, తారుమారు చేయలేనివిగా ఉంటాయి.

సులభంగా డిజిటల్ షేరింగ్, ధ్రువీకరణ: ఆధీకృత అభ్యర్థనల మేరకు ప్రజలు తమ పాస్‌పోర్టు ధ్రువీకరణ రికార్డులను డిజిలాకర్ ద్వారా డిజిటల్‌గా షేర్ చేసుకోవచ్చు. ఇది తక్షణమే, అంగీకారం మేరకు పత్రాలను అందుబాటులోకి తేవడంతోపాటు ధ్రువీకరణకు అవకాశం కల్పిస్తుంది. ధ్రువీకృత నకలు పత్రాల అవసరాన్ని, అనేకసార్లు నేరుగా వాటిని సమర్పించాల్సిన అవసరాన్ని తగ్గిస్తుంది.

రాతపని లేని, పర్యావరణ హిత నిర్వహణకు చేయూత: పాస్‌పోర్టు సంబంధిత ధ్రువీకరణ రికార్డులను పూర్తిస్థాయి డిజిటల్ లావాదేవీగా మార్చడం ద్వారా... ఈ చర్య - రాతపని లేకుండా కార్యకలాపాల నిర్వహణ దిశగా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను, వనరుల సమర్థతను, బాధ్యతాయుతమైన పాలన పద్ధతనులను మరింత ముందుకు తీసుకెళ్తుంది.

డిజిలాకరుతో పీవీఆర్ ఏకీకరణ.. పౌర సేవల ఆధునికీకరణలో, భారత డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో కీలక మైలురాయిగా నిలుస్తుంది. సురక్షిత డిజిటల్ రికార్డులను, యూజర్ ఫ్రెండ్లీగా లభ్యతను మిళితం చేయడం ద్వారా.. 'పౌరుడే ప్రథమం (సిటిజన్ ఫస్ట్)' విధానాన్ని ఇది పునరుద్ఘాటిస్తోంది. తద్వారా పారదర్శకతను, ప్రభుత్వ ప్రక్రియలపై విశ్వాసాన్ని పెంచుతుంది.

విదేశీ వ్యవహారాల శాఖ, నేషనల్ ఇ-గవర్నెన్స్ డివిజన్, ఎలక్ట్రానిక్స్- ఐటీ మంత్రిత్వ శాఖల మధ్య సహకారం... సురక్షిత, సమర్థ సేవలందించడం కోసం డిజిటల్ వేదికలను సద్వినియోగం చేసుకోవడం లక్ష్యంగా ఏకోన్ముఖ ప్రభుత్వ విధానాన్ని స్పష్టం చేస్తోంది. ధ్రువీకరణను క్రమబద్ధీకరించడం, సేవల్లో సమయపాలనను మెరుగుపరచడం, ప్రభుత్వ, ప్రైవేటు వినియోగ సందర్భాల్లో సురక్షిత డిజిటల్ పత్రాల వినియోగాన్ని మరింత పెంచడం ద్వారా.. ఈ చర్య లక్షలాది మంది పాస్‌పోర్టు దరఖాస్తుదారులకు, పాస్‌పోర్టు వినియోగదారులకు ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు.

కల్లబొల్లి మాటలు నమ్మకండి

-అభివృద్ధికి పట్టం కట్టండి
-ఎలికట్ట సర్పంచ్ అభ్యర్థి కావాలి లలిత శ్రీశైలం

అమరావతి, డిసెంబర్ 5: కల్లబొల్లి మాటలు చెప్పేవారిని నమ్మి ఓటు వేసి మోసపోవద్దని.. సమర్థవంతులను, ఎలికట్టను అభివృద్ధిపరిచే వ్యక్తికే ఓటు వేసి గెలిపించాలని ఎల్కట సర్పంచ్ అభ్యర్థి కావలి లలిత శ్రీశైలం అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా తాము ఎంపీటీసీగా ఉండి గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, ఇంక ఎలికట్టలో పూర్తి మౌలిక సదుపాయాలతో కూడిన గ్రామాన్ని తీర్చిదిద్దాలనే సంకల్పంతో మీ ముందుకు వచ్చానన్నారు. తనను ఆదరించి.. అభిమానించి మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు వేసి తనకు అఖండ విజయాన్ని అందిస్తారని ఆకాంక్షిస్తున్నానన్నారు.

రూ. 22 లక్షల విలువైన విత్తనాలు సీజ్

-ఎమ్మిగనూరు మార్కెట్లో వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు.

కర్నూలు డిసెంబర్ 5: ఎమ్మిగనూరు మార్కెట్‌లో వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్కడ భారీ స్థాయిలో నకిలీ విత్తనాలు నిల్వ ఉంచిన గోదామును సీజ్ చేశారు. రూ.22 లక్షల విలువైన విత్తనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై వ్యవసాయ శాఖ ప్రత్యేక దళం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది.

తనిఖీలో లేబుళ్లు మార్చిన విత్తన బస్తాలు, కాలపరిమితి దాటిన స్టాక్, అలాగే రైతులను మోసగించేందుకు వాడిన నకిలీ బ్రాండ్ స్టికర్లను అధికారులు గుర్తించారు. ప్రాథమిక పరిశీలన ప్రకారం ఇవన్నీ రైతులకు మార్కెట్‌కు తీసుకువచ్చే రోజుల్లో అధిక ధరలకు విక్రయించే ఉద్దేశంతో నిల్వచేసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో లైసెన్సుగల దుకాణాలను మాత్రమే ఎంపిక చేసుకోవాలని, అనుమానాస్పదమైన స్టాక్ కనిపిస్తే వెంటనే వ్యవసాయ శాఖకు సమాచారమివ్వాలని అధికారులు సూచించారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ఇటువంటి ఆకస్మిక దాడులు కొనసాగుతాయని స్పష్టంచేశారు

అల్లర్లు సృష్టిస్తే చర్యలు

హైదరాబాద్, డిసెంబర్ 5:సర్పంచు ఎన్నికల సందర్భంగా గ్రామంలో అల్లర్లు సృష్టిస్తే చట్టపర చర్యలు తీసుకోవడంలో వెనుకాడే ప్రసక్తే లేదని షీటీం కానిస్టేబుల్ సునీతఅన్నారు. శుక్రవారం మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని అభ్యర్థులు ముమ్మరం చేయడం వలన గొడవలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ఎవరి ప్రచారం వారు నిర్వహించుకోవాలని, అనవసరంగా ఘర్షణలకుతావివ్వవద్దన్నారు. ఎన్నికల ప్రచారం సాయంత్రం 6 గంటల వరకు ముగించుకోవాలని, లేనియెడల అభ్యర్థులే పూర్తి బాధ్యతవహించవలసి ఉంటుందన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్సై సురేందర్ రాజ్, మాజీ సర్పంచ్ వినోద్ కుమార్, ధర్మవీర్, షీటీం సభ్యులు ఉన్నారు.

జనరల్ ఆసుపత్రి పరిశీలన

బోధన్, డిసెంబర్ 5: బోధన్ పట్టణంలో లైన్స్ క్లబ్ ఏర్పాటు చేయనున్న జనరల్ ఆసుపత్రిని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శుక్రవారం సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. పేదలకు సేవలందించే విధంగా ఏర్పాటు చేస్తున్న జనరల్ ఆసుపత్రికి ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఫీజుల వసూళ్లను రోగులు తట్టుకోలేకపోతున్నారని వివరించారు. ఫీజుల దృష్టితో కాకుండా సేవా దృక్పథంతో ఆసుపత్రి ఏర్పాటు చేయడం పట్ల ఆయన అభినందించారు. ఆసుపత్రిలో చేపట్టబోయే వైద్య సహాయంపై లైన్స్ ప్రతినిధులు సుదర్శన్ రెడ్డికి వివరించారు. లైన్స్ ప్రతినిధులు బసవేశ్వర రావు, కొడాలి కిషోర్, నరసింహారెడ్డి, తదితరులున్నారు.

న్యాయస్థానాలపై నాకు గౌరవం ఉంది

-విచారణ నిష్పక్షపాతంగా జరగలేదు
-భూమన కరుణాకర్ రెడ్డి

తిరుపతి, డిసెంబర్ 5:పరకామణి కేసు విచారణ పూర్తిగా ఏకపక్షంగా, రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించబడిందని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డివిమర్శించారు. న్యాయస్థానాల పట్ల తనకు గౌరవం ఉన్నప్పటికీ, కోర్టు ఆదేశించిన వితెలుగుదేశం, కూటమి నేతలు ఆధారాలు ఉన్నాయని ప్రచారం చేసినప్పటికీ, వారిని విచారణకు పిలవకుండా తమపై మాత్రమే ఆరోపణలు మోపడం విచిత్రమని భూమన మండిపడ్డారు. మమ్మల్ని దొంగలుగా చిత్రీకరించడానికే మూడు నెలలుగా ప్రయత్నాలు జరిగాయి. ఆధారాలు ఉన్నాయని చెప్పిన వారిని సీబీఐ, లేదా ఇతర సంస్థలతో విచారించలేదని ప్రశ్నించారు. సీఐడీ అధికారులు ప్రభుత్వానికి అసౌకర్యం కలిగించే వారినే పిలిపించడం చూస్తే విచారణ నిష్పక్షపాతంగా జరగలేదని భూమన ఆరోపించారు. విచారణ వివరాలను గోప్యంగా ఉంచాలని నిబంధనలుఉన్నప్పటికీ, మరుసటి రోజునే పచ్చపత్రికల్లో లీకులు రావడం విచారకరమని అన్నారు. రవికుమార్ నుంచి ఒక్క టీ కూడా తాగలేదని, రుజువు చేస్తే రాజకీయాలు విడిచిపెడతా అని సవాల్ విసిరారు

దోనర్ల పూర్వాపరాలు తెలుసుకునే నియమం టీటీడీలో లేదని, ఎవరు ఇచ్చినా దేవాలయం స్వీకరిస్తుందని చెప్పారు. రవికుమార్ ఆస్తులు అవినీతి ఆస్తులైత ప్రభుత్వం ఎందుకు తిరిగి ఇచ్చిపుచ్చుకోలేదు.. ఇప్పుడైనా వెనక్కి తీసుకోగలరా.." అని ప్రశ్నించారు. అధికారులను ఉపయోగించి రాజకీయ ప్రతీకారం తీర్చుకుంటున్నారని మండిపడ్డారు. విచారణ ఒత్తిడితో సతీష్ మరణించారని ఆరోపించారు. విచారణ పేరుతో భయపెట్టడం, బెదిరించడం వల్ల ఒక మంచి అధికారి సతీ ష్‌మృతి చెందారని ఆరోపించారు.బీజేపీ-టీడీపీ అనుకూల మీడియా బెంచ్‌లా వ్యవహరిస్తోందని భూమన విమర్శించారు.

మహిళ, శిశు అభ్యున్నతిపై ఫోకస్ చేయండి

-మహిళల సాధికారత, బాలల సంక్షేమం, పోషణపై నిలదీత
-మహిళల రక్షణ సేవల అమలుపై కేంద్రం తీసుకున్న చర్యలపై గొంతెత్తిన ఎంపీ
-కేంద్ర పథకాల అమలుతోనే మహిళ, శిశు అభ్యున్నతి సాధ్యం
-పార్లమెంట్ లో ప్రశ్నించిన ఎంపీ కడియం.కావ్య

వరంగల్, డిసెంబర్ 5:మహిళల సాధికారత, బాలల సంక్షేమం, పోషణ, మహిళల రక్షణ సేవల అమలులో రాష్ట్ర పురోగతికి కీలకమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. ఈ అంశాలపై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర మహిళా అండ్ శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ సమాధానమిచ్చారు.

బేటీ బచావో బేటీ పడావో మహిళా శక్తి కేంద్రం, అంగన్‌వాడీ పోషణ 2.0, వన్ స్టాప్ సెంటర్లు, 181 హెల్ప్‌లైన్ వంటి కార్యక్రమాల అమలును శాఖ నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. బేటీ బచావో బేటీ పడావో పథకం వల్ల బాలికల విద్య, రక్షణ, నైపుణ్యాభివృద్ధిలో గణనీయ పురోగతి కనిపిస్తోందని చెప్పారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ పథకం అమలులో ఉందని వివరణ ఇచ్చారు. 2022లో నిలిపివేసిన మహిళా శక్తి పథకానికి బదులుగా మిషన్ శక్తి పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో మహిళల భద్రత, రక్షణ, సాధికారతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. వరంగల్ జిల్లా మహిళా అభివృద్ధి కేంద్రం అవగాహన కార్యక్రమాలు, పథకాల ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు.

అంగన్‌వాడీ-పోషణ 2.0 ద్వారా పిల్లల పోషణ, ప్రీ-స్కూల్ విద్య, మౌలిక సదుపాయాల పురోభివృద్ధి జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో 35,769 అంగన్‌వాడీ సెంటర్లు శిశువుల ఎదుగుదల పర్యవేక్షణ పరికరాలతో సిద్ధంగా ఉండడం వల్ల పోషకాహార లోపాలను సకాలంలో గుర్తించి చర్యలు తీసుకోవడం సాధ్యమవుతోందని చెప్పారు. మిల్స్, టేక్ హోమ్ రేషన్ ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వయోజన బాలికలకు జీవచక్ర విధానంలో పోషకాహారం అందుతున్నట్లు వివరించారు.

మహిళలపై హింస నివారణలో వన్ స్టాప్ సెంటర్ల పాత్ర ముఖ్యమని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 36 వన్ స్టాప్ సెంటర్లు 2015 నుంచి 77,858 మహిళలకు వైద్య, చట్టపర, మానసిక సహాయం వంటి సేవలు అందించాయని చెప్పారు. 181 మహిళా హెల్ప్‌లైన్ ఈఆర్ఎస్ ?112తో అనుసంధానమై 76,444 కేసుల్లో స్పందించినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఈ పథకాలు వరంగల్ సహా గ్రామీణ ప్రాంతాల్లో మరింత వేగంగా అమలు కావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోపం తగ్గడం, లింగ వివక్ష తగ్గించే దిశగా ఇవి మరింత ప్రభావవంతంగా పనిచేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆంకాంక్షను వ్యక్తం చేశారు.

చదువుతోనే విజ్ఞానం

-విద్యార్థుల ఎదుగుదలకు తల్లిదండ్రులే తొలి గురువులు
-ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు

ఒంగోలు, డిసెంబర్ 5: విద్యతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అన్నారు. నగరంలోని పీవీఆర్ బాయ్స్ హైస్కూల్‌లో ఈ రోజు నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని అన్నారు. విద్యాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో 65 లక్షల మందివిద్యార్థుల తల్లి ఖాతాలో తల్లికి వందనం పథకం ద్వారా 87 వేల కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.జీవితంలో పిల్లలు సక్రమమైన మార్గంలో పయనించడానికి వారి తల్లిదండ్రులే తొలి గురువులనీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించాలి

-మంత్రి అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం, డిసెంబర్ 5: విద్యతో పాటు విద్యార్థుల్లో వివిధ నైపుణ్యాలను అభివృద్ధి చేసే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. టెక్కలి జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ పాఠశాలల్లో ఈ మెగా పేరెంట్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నామని, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని తెలిపారు.

అభ్యసన ఫలితాలే లక్ష్యంగా పాఠశాల విద్యలో నూతన సంస్కరణలు తీసుకురాబోతున్నామని మంత్రి ప్రకటించారు. డీఎస్సీ అంటే టీడీపీ- టీడీపీ అంటే డీఎస్సీ అని పేర్కొన్న మంత్రి అచ్చెన్నాయుడు, తమ ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుందని స్పష్టం చేశారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలు మూతపడే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలు, విద్యకు ఇస్తున్న ప్రాధాన్యత కారణంగాఅవి మళ్లీ తెరుచుకుంటున్నాయని అన్నారు.

దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ.రామారావు ప్రాతినిధ్యం వహించిన టెక్కలి నియోజకవర్గ అభివృద్ధికి తాను పూర్తిగా కట్టుబడి ఉన్నానని, గత ప్రభుత్వ హయాంలో అటకెక్కిన అభివృద్ధి ఇప్పుడు పరుగులు పెడుతోందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కం మాట్లాడుతూ, మెగా పేరెంట్ టీచర్ సమావేశాల ముఖ్య ఉద్దేశాన్ని గురించి వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఆప్యాయంగా మమేకమై వారి ప్రగతి నివేదికలు, విద్యా ప్రమాణాలను వ్యక్తిగతంగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం 4 వేల కోట్ల రూపాయలతో కృషి చేస్తున్నదని, ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తగ్గకుండా ప్రభుత్వ పాఠశాలలను ఆధునికీకరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పేరెంట్-టీచర్ మీటింగ్ అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పాఠశాలలో ఉన్న వసతులు, బోధన నాణ్యత, మధ్యాహ్న భోజన ప్రమాణాలపై చర్చించిన మంత్రి వారితో కలిసి సహపంక్తి భోజనంచేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో కృష్ణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావడంతో పండగ వాతావరణం నెలకొంది.

సీసీఐ ప్రైవేటీకరణ అడ్డుకుంటాం..!

ఆదిలాబాద్, డిసెంబర్ 5:ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీని ప్రైవేట్ కంపెనీల ద్వారా తెరిపిస్తామని ముఖ్యమంత్రి అదిలాబాద్ బహిరంగ సభలో ప్రకటించడాన్ని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జోగు రామన్న తీవ్రంగా ఆక్షేపించారు. బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, సీఎం రేవంత్ రెడ్డి లోపాయికారి ఒప్పందంలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐని తాకట్టు పెడుతున్నారని ధ్వజమెత్తారు.

ఈరోజు మీడియా సమావేశంలో జోగు రామన్న మాట్లాడుతూ.. ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీపై నిన్న సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టేలా ఉందని విమర్శించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేట్ పరం కానివ్వమని, ప్రజా ఉద్యమాలతో అడ్డుకుంటామన్నారు. ఈ ఫ్యాక్టరీ భూ నిర్వాసితులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆందోళన చేపడుతుందనీ పేర్కొన్నారు.

స్వలాభం కోసం స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ సీఎం రేవంత్ రెడ్డితో కలిసి సీసీఐ పరిశ్రమను ప్రైవేట్ పరం చేసే దిశగా కుట్రలు పండుతున్నారని ఆరోపించారు. ప్రజాపాలన విజయోత్సవ సభలు అంటూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత సభలను ఏర్పాటు చేస్తా ఉంటే స్థానిక బీజేపీ ఎమ్మెల్యే ఎంపీ సభల్లో పాలుపంచుకొని సీఎం రేవంత్ రెడ్డిని పొగడ్తలతో ముంచెత్తడం విడ్డూరంగా ఉందన్నారు.

సీసీఐ పరిశ్రమ పున: ప్రారంభం దిశగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అడుగులు పడ్డాయని రామన్న అన్నారు. కేంద్ర మంత్రులను కేటీఆర్‌తో కలిసి భూ నిర్వాసితులతో పాటు సీసీఐ సాధన సమితి కమిటీతో ఢిల్లీకి వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పటి తమ ప్రభుత్వం సిమెంట్ పరిశ్రమ పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి పట్టణ బాటలో గాలి మాటలు మాట్లాడుతున్నారే తప్ప స్పష్టత లేదన్నారు. ఇంద్రవెల్లి లో యూనివర్సిటీకి బీఆర్ఎస్ పార్టీ తరఫున పూర్తి మద్దతిస్తున్నామన్నారు. రైతుల సమస్యలను పక్కనపెట్టి ప్రజలను నయవంచన చేసేందుకే ముఖ్యమంత్రి పట్టణ బాట పేరుతో హంగామా చేస్తున్నారని విమర్శించారు.

కళా ఉత్సవం 'ఉద్భవ్- 2025'ను నిర్వహిస్తున్న నెస్ట్స్ కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి శ్రీ జుయల్ ఓరం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ విద్య సంస్థల సొసైటీ (ఏపీటీడబ్ల్యూఆర్ఈఐఎస్) ఆతిథ్యమిస్తున్న 6వ జాతీయ ఈఎంఆర్ఎస్ సాంస్కృతిక, సాహిత్య ఉత్సవంతో పాటు కళా ఉత్సవమైన 'ఉద్భవ్-2025'ను గిరిజన విద్యార్థుల జాతీయ సొసైటీ (ఎన్ఈ ఎస్టీఎస్.. 'నెస్ట్స్') ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా వడ్లేశ్వరంలో ఉన్న కేఎల్ విశ్వవిద్యాలయంలో ఈ రోజు దీనిని గిరిజన సంక్షేమం, మహిళా, బాల సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్య రాణితో పాటు గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ జుయల్ ఓరం ప్రారంభించారు.

గిరిజన యువతకు సాధికారత కల్పనతో పాటు దేశ గిరిజనుల చైతన్యవంత వైవిధ్యాన్ని ఓ వేడుకగా నిర్వహించాలన్న కేంద్ర ప్రభుత్వ నిబద్ధతను ఈ సంవత్సరం నిర్వహిస్తున్న ఉత్సవం చాటిచెబుతోంది. 35 కు పైగా సాంస్కృతిక, సాహిత్య, దృశ్యకళా కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనేందుకు ఈ వేదిక అవకాశాన్ని అందిస్తోంది. దీంతో జాతీయ స్థాయిలో అనుభవంతో పాటు సమగ్ర పురోగతికి కూడా అవకాశాలు వారికి లభిస్తాయి.

గిరిజనుల సమ్మిళిత అభివృద్ధి, సాధికారతల విషయంలో గౌరవ ప్రధానమంత్రి దృష్టికోణానికి అనుగుణంగా.. సమన్వయపూర్వక, ప్రణాళికయుత, పరివర్తనాత్మక కార్యక్రమాలతో షెడ్యూల్డు తెగల సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించాలన్న ప్రధానమంత్రి ఆశయంతో ఈ ఉత్సవం ముడిపడి ఉంది. గిరిజన విద్యార్థులకు తమ సృజనాత్మక ప్రతిభను కనబరిచే, ఆత్మవిశ్వాసాన్ని పెంచుకొనేందుకూ, సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేసేందుకూ ఒక జాతీయ వేదికను అందిస్తూనే ఉద్భవ్-2025 గిరిజన వ్యవహారాల మంత్రికున్న అభివృద్ధి దృష్టికోణానికి తగ్గట్లు సంపూర్ణ సాధికారత కల్పన కృషికీ కీలక తోడ్పాటును అందిస్తోంది.

ఉద్భవ్-2025 ముఖ్యాంశాలు

భారత గిరిజన సాంస్కృతిక వైవిధ్యాన్ని ఉత్సవ స్థాయిలో నిర్వహించడం

భారత గిరిజనుల ఏకత, ప్రతిభ, సాంస్కృతిక చైతన్యాలను చాటేందుకు దేశం నలుమూలల నుంచి ఏకలవ్య ఆదర్శ ఆశ్రమ పాఠశాలల (ఈఎంఆర్ఎస్)కు చెందిన 2,000కి పైగా గిరిజన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటారు. వారు వివిధ సాంస్కృతిక, సాహిత్య సమర్పణలతో జాతీయ వేదికపై తమ వారసత్వ సంపన్నతను కళ్లకు కడతారు.

'ఉద్భవ్-2025'లో గానం, వాద్య సంగీతం, నృత్యం, రంగస్థలం, దృశ్య కళలు, సాహిత్య పోటీలు సహా 48 విశిష్ట కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ వేదికలు విద్యార్థులకు తమ కళాత్మక కౌశలాన్నీ, సృజనాత్మక ప్రతిభనీ ప్రదర్శించేందుకు అవకాశాల్ని అందిస్తాయి. ఈ ఉత్సవంలో విజేతలు జాతీయ స్థాయి కళా ఉత్సవంలో పాల్గొనేందుకు కూడా అర్హులు అవుతారు. ఈ జాతీయ స్థాయి కళా ఉత్సవాన్ని మహారాష్ట్రలోని పుణేలో యశ్వంత్‌రావ్ చవాన్ అభివృద్ధి, పరిపాలన అకాడమి (యశదా)లో నిర్వహించనున్నారు. దానిలో ఈఎంఆర్ఎస్ విద్యార్థులు దేశవ్యాప్తంగా 38 జట్లతో పోటీ పడతారు.

పోటీపడాలన్న ఉత్సాహానికి తోడు, ఈఎంఆర్ఎస్ సాంస్కృతిక ఉత్సవం గిరిజన యువత సమగ్ర పురోగతిని ప్రోత్సహించడంలో ముఖ్య పాత్రను పోషిస్తుంది. ఇది సమానావకాశాల్ని అందిస్తూ, విద్యార్థులను వివిధ రంగాల్లో తమ సత్తాను తెలుసుకొనేటట్

లోకేష్ చొరవతో విద్యా వ్యవస్థలో పెనుమార్పులు

-ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం, డిసెంబర్ 5: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపడుతున్న సంస్కరణల వల్ల విద్యారంగం అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. మెగా పేటీఎం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం మండల పరిధిలోని గొల్లనపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన పీఎం శ్రీ లేబరేటరీని, క్రీడా మైదానంలో నూతనంగా నిర్మించిన ఆరు కోర్టులను యార్లగడ్డ ప్రారంభించారు.

అనంతరం జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మంత్రి లోకేష్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ ఏడాది జులై నెలలో తొలిసారిగా నిర్వహించిన పేరెంట్ టీచర్ మీటింగ్ కు రాష్ట్రవ్యాప్తంగా 2.28 కోట్ల మంది హాజరై రికార్డ్ సృష్టించిన సంగతి గుర్తు చేసారు. కేవలం ప్రైవేటు పాఠశాలల్లో ఉండే పేరెంట్ టీచర్ మీటింగ్ ను ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయటం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు వివరించేందుకు వీలు కలుగుతుందన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు ఎరిగి విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు. చదువుకునే వయసులో ఇతర వ్యాపకాలపై దృష్టి పెట్టి చదువుని నిర్లక్ష్యం చేస్తే జీవితాంతం కష్టపడాల్సి ఉంటుందని విద్యార్థులను హెచ్చరించారు. విద్యార్థులు జనరల్ నాలెడ్జ్ పెంచుకోవాలని తద్వారా పోటీ పరీక్షల్లో పాల్గొనటం సులభతరంగా ఉంటుందన్నారు.

గన్నవరం నియోజకవర్గంలో అదనపు తరగతి గదుల నిర్మాణం, టాయిలెట్స్ నిర్మాణం, ఆర్వో ప్లాంట్ ల ఏర్పాటు, పాఠశాలల రిపేర్లు కోసం రూ. 11.02 కోట్లు నిధులు మంజూరు చేసిన మంత్రి లోకేష్ కు ఈ సందర్భంగా యార్లగడ్డ ధన్యవాదాలు తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర పథకం ద్వారా గన్నవరం నియోజకవర్గంలోని 15,092 మంది విద్యార్థులకు రూ 3.77 కోట్లు, తల్లికి వందనం ద్వారా 46,907 మంది విద్యార్థులకు రూ. 70.36 కోట్లు ఇచ్చినట్లు యార్లగడ్డ వివరించారు.

ఈ కార్యక్రమంలో ఏం సీమాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాద్, గ్రామ సర్పంచ్ గణపవరపు శాంతి, ఎంపీటీసీ మొరం నాగరాణి, మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, నాయకులు చిరుమామిళ్ల సూర్యం, బోయపాటి బుల్లయ్య, చిట్టీనేని జోజి, యనమదల సతీష్, బోడపాటి రవి , మేడేపల్లి రమ, దాసరి విజయ రావు, అంకెం రామారావు, కొలుసు రాంబాబు, గోగం బాలాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లి సత్య జగదీశ్వరరావు తదితరులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సర్పంచ్ స్థానానికి బాదావత్ రాంబాబు నామినేషన్

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 5: పాపకొల్లు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న నన్ను ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తానని బాదావత్ రాంబాబు తెలిపారు. ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం, పాపకొల్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి బాదావత్ రాంబాబు నామినేషన్ దాఖలు చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి రాంబాబు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ లో నిలుస్తున్నట్లు వెల్లడించారు. అన్ని వర్గాల ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి, సంక్షేమానికి తోడ్పడతానని హామీ ఇచ్చారు.

నిస్వార్థంగా, అంకిత భావంతో ప్రజా సేవ చేసేందుకు పంచాయతీ ఎన్నికల బరిలో నిలిచిన నాకు పాపకొల్లు గ్రామ పంచాయతీ పరిధిలోని ఓటర్ల ఆశీస్సులు అందించాలని బాదావత్ రాంబాబు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రోకటి రమేష్, రామిశెట్టి రాంబాబు, పాపిన్ని జనార్ధన్ రావు, మద్దిశెట్టి ప్రకాష్, గుమ్మడి వెంకటేశ్వర్లు, బాదావత్ లక్ష్మణ్, పాపిన్ని వెంకయ్య, ధరావత్ చందా, తాళ్లూరి అచ్చయ్య, తాళ్లూరి వీరయ్య పాలెపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

భారతదేశంలో పుష్పాలు, పరిమళాల రంగాలకు ఊతమిచ్చేందుకు సీఎస్ఐఆర్ రెండు ముఖ్యమైన కార్యక్రమాలు అమలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:భారతదేశంలో పుష్పాలు, పరిమళాల రంగాలకు ఊతమిచ్చేందుకు సీఎస్ఐఆర్ రెండు ముఖ్యమైన కార్యక్రమాలను అమలు చేస్తోంది. రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవస్థాపకతను ప్రోత్సహించటం, భారతదేశ ఫ్లోరీకల్చర్ రంగాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యాలతో సీఎస్ఐఆర్ ఫ్లోరీకల్చర్ మిషన్ ప్రారంభమైంది. ప్రస్తుతం ఈ మిషన్ రెండో దశలో ఉంది. ఫ్లోరీకల్చర్ పంటల సాగు నుంచి 32,44,000 పనిదినాల ఉపాధి వచ్చింది. ఈ మిషన్ 2,208.63 హెక్టార్ల విస్తీర్ణంలో భూమిని ఈ పంటల సాగులోకి తీసుకువ చ్చింది. ఇది దేశంలోని 26 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 126 జిల్లాలకు సంబంధించిన 399 క్లస్టర్లలో 16,220 మందికి ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చింది. తద్వారా గణనీయమైన సామాజిక-ఆర్థిక ప్రభావాన్ని ఈ మిషన్ సృష్టించింది. అభివృద్ధి చేసిన 17 సాంకేతికతలను వ్యవస్థాపకులు, పరిశ్రమలకు బదిలీ అయ్యాయి. 5,728 లబ్ధిదారులు 144 సామర్థ్య నిర్మాణ, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందులో 1,615 మంది మహిళలు ఉన్నారు.

ఈ మిషన్ తేనెటీగల పెంపకాన్ని కూడా ప్రోత్సహిస్తోంది. ఫ్లోరీకల్చర్‌తో తేనెటీగల పెంపకాన్ని అనుసంధానించి 1,072 తేనెటీగల పెట్టెలను ఈ మిషన్ పంపిణీ చేసింది. దీనివల్ల 175 మంది రైతులు ప్రయోజనం పొందారు.

సీఎస్ఐఆర్ చేపడుతోన్న మరో ముఖ్యమైన కార్యక్రమం ఆరోమా మిషన్. దీనిని ఫ్లోరీక ల్చర్ మిషన్ కంటే ముందే 2017లో ప్రారంభించింది. ఈ మిషన్ పరిమళ పంటల సాగు, ప్రాసెసింగ్, విలువ జోడింపు ద్వారా గ్రామీణ సాధికారతను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఉంది. అధిక ఆదాయాన్ని అందించడం ద్వారా రైతులకు ఈ మిషన్ గణనీయంగా ప్రయోజనం చేకూర్చింది. అలాగే సుగంధ పరిశ్రమకు నాణ్యమైన ముడి పదార్థాలను అందించటంతో పాటు ఆత్మనిర్భరతకు దోహదపడింది. 51,000 హెక్టార్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో భూమి పరిమళ పంటల కిందకు వచ్చింది. దేశంలోని 28 రాష్ట్రాల లో 4,500 కంటే ఎక్కువ అరోమా క్లస్టర్‌లు తయారయ్యాయి. వీటిలో 20 క్లస్టర్‌లు గిరిజన ప్రాంతాల్లోనే ఉన్నాయి. నేటి వరకు 52 రకాల పరిమళ పంటలు, 82 ప్రాంతీయ-నిర్దిష్ట వ్యవసాయ- సాంకేతికతలు కొత్తగా వచ్చాయి. పరిమళ పంటల ప్రాసెసింగ్ కోసం వివిధ రాష్ట్రాలలో 408 స్వేదనం (డిస్టిల్లేషన్) యూనిట్లు ఏర్పాటయ్యాయి. నైపుణ్యాభివృద్ధి కింద 2,096 శిక్షణా- అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. వీటి ద్వారా 1.22 లక్షల మంది శిక్షణ పొందారు.

వీరిలో 10, 000 మంది మహిళలు ఉన్నారు. పరిమళ పంటల నుంచి విలువ-జోడించిన ఉత్పత్తులను తయారు చేసే విషయంలో 110 కంటే ఎక్కువ వ్యవస్థాపకులకు సహాయం అందింది. గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 1 కోటి గ్రామీణ ఉద్యోగాలు కొత్తగా వచ్చాయి. అరోమా మిషన్ కింద పరిమళాల పరిశ్రమకు ముడి పదార్థంగా రూ. 600 కోట్ల విలువైన 6,000 టన్నుల కంటే ఎక్కువ ఎసెన్షియల్ ఆయిల్ ఉత్పత్తి అయింది.

ఫ్లోరీకల్చర్, తేనెటీగల పెంపకం నుంచి రూ. 262 కోట్ల కంటే ఎక్కువ ఆదాయాన్ని అర్జించిన సీఎస్ఐఆర్ ఫ్లోరీకల్చర్ మిషన్ దేశవ్యాప్తంగా 22,137 మంది రైతులకు లబ్ధి చేకూర్చింది. తద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడంలో అత్యంత ప్రభావవంతమైన కార్యక్రమంగా ఇది నిరూపితమైంది. ఈ మిషన్‌లోని ప్రతి రైతు సుమారు రూ. 1.18 లక్షల ఆదాయాన్ని పొందారు. ఇది సంప్రదాయ పంటలతో పోలిస్తే సుమారు 2-3 రెట్లు ఎక్కువ. 44 లక్షల కంటే ఎక్కువ గ్రామీణ పనిదినాలను సృష్టించిన ఈ మిషన్.. జీవనోపాధి భద్రతను మరింత బలోపేతం చేసింది.

సీఎస్ఐఆర్ అరోమా మిషన్ కింద నిమ్మగడ్డి, పామరోసా, వెటివర్, తులసి, మెంథా వంటి పరిమళ పంటల సాగు కూడా ప్రారంభమైంది. వీటిని తక్కువ నీరు, పోషకాలతో సులభంగా సాగు చేయొచ్చు. ఈ పంటలను వర్షాధార పరిస్థితుల్లో కూడా సులభంగా సాగు చేయొచ్చు. సంప్రదాయ పంటలతో పోలిస్తే రైతులు హెక్టారుకు రూ. 60,000 నుంచి రూ. 70,000 ఎక్కువ ఆదాయాన్ని పొందటంతో పాటు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మంచి అవకాశాన్ని ఇది అందిస్తోంది. తుఫానులు, సునామీలు, వరదలతో ప్రభావితమైన ప్రాంతాల్లో ప్రవేశపెట్టిన వెటివర్ వంటి పంటలు ఇప్పుడు రైతులకు లాభదాయకమైనవిగా మారాయి.

పూల దిగుమతులను సుమారు 15 శాతం తగ్గించాలనే ప్రారంభ లక్ష్యంతో సీఎస్ఐఆర్ ఫ్లోరీకల్చర్ మిషన్ ప్రారంభమైంది. ఇది దేశ పూల దిగుమతి-ఎగుమతి రంగంపై గణనీయమైన ప్రభావాన్ని కనబర్చింది. నిమ్మగడ్డి ఎసెన్షియల్ ఆయిల్ విషయంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్పత్తిదారు, ఎగుమతిదారుగా దేశం మారేందుకు సీఎస్ఐఆర్ అరోమా మిషన్ దోహదపడింది. అధిక దిగుబడినిచ్చే రకాల విషయంలో సీఎస్ఐఆర్ చేస్తోన్న నిరంతర కృషి ఫలితంగా మెంథాల్ మింట్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచ నాయకత్వ స్థానానికి వచ్చింది. దేశం నుంచి పామరోసా ఆయిల్ కూడా అనేక దేశాలకు ఎగుమతి అవుతోంది. అరోమా మిషన్ వల్ల ఉత్తరప్రదేశ్, బీహార్, తమిళనాడులలో వెటివర్ పంటల సాగు పెరిగింది. ఇది ఇతర దేశాల నుంచి వెటివర్ ఆయిల్ దిగుమతిని తగ్గించింది.

దేశీయ ఫ్లోరీకల్చర్‌ను బలోపేతం చేయటం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు సీఎస్ ఐఆర్ ఫ్లోరీకల్చర్ మిషన్ కొత్త పుష్పాల రకాలను చురుకుగా అభివృద్ధి చేస్తోంది. ఈ మిషన్ కింద ఎనిమిది రకాలు విడుదలయ్యాయి. ఎన్‌బీఆర్ ఐ-నమోహ్ 108 తామర రకం, సీఎస్ఐఆర్- ఎన్‌బీఆర్ఐ అభివృద్ధి చేసిన నాలుగు క్రైసాన్తిమం రకాలు ('ఎన్‌బీఆర్ఐ-జగన్నాథ్', 'ఎన్‌బీఆర్ఐ-సరస్వతి', 'ఎన్‌బీఆర్ఐ-స్తుతి', 'ఎన్‌బీ ఆర్ఐ-పదం'), సీఎస్ఐఆర్- ఐహెచ్‌బీటీ అభివృద్ధి చేసిన మూడు జెర్బెరా రకాలు ('హిమ్ అరుణ-మెరూన్', 'హిమ్ ప్రభ-పసుపు', 'హిమ్ కుముద్-పింక్') ఇందులో ఉన్నాయి. పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసేందుకు ఎన్‌బీఆర్ఐ-నమోహ్ 108 వ్యవసాయ-సాంకేతికతను పలు రాష్ట్రాల్లో ఉన్న వ్యవస్థాపకులకు బదిలీ చేశారు. గ్లాడియోలస్, జెర్బెరా, క్రైసాన్తిమం, తామరకు సంబంధించిన అదనపు రకాల అభివృద్ధి కోసం పరిశోధన కొనసాగుతోంది.

నామినేషన్ల నిర్వహణపై మరింత శ్రద్ధ పెట్టాలి : భారతి లక్పతి నాయక్

మెదక్, డిసెంబర్ 5:నామినేషన్ల నిర్వహణపై సంబంధిత అధికారులు మరింత శ్రద్ధ వహించాలని రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ భారతి లక్పతి నాయక్ అన్నారు. మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో పంచాయతీ ఎన్నికల మూడో విడత నామినేషన్ల చివరి రోజు శుక్రవారం రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు భారతి లక్పతి నాయక్ ఆకస్మికంగా పరిశీలించారు.

కౌంటర్ల వద్ద నామినేషన్ ప్రక్రియను గమనించిన ఆమె, ఎన్నికల అధికారులతో మాట్లాడుతూ ఇప్పటివరకు వచ్చిన నామినేషన్ల సంఖ్య ఎంత, అభ్యర్థులకు టోకెన్ విధానం ఎలా అమలు చేస్తున్నారని, పత్రాల పరిశీలన ఎలా జరుగుతుందో వివరంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, అభ్యర్థులు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలపై కూడా ఆరా తీశారు. ఎన్నికల నిర్వహణలో మరింత శ్రద్ధ వహించాలని ఆమె ఆదేశించారు. ఆమె వెంట ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ కమలాద్రి, డియస్పి నరేందర్ గౌడ్, సీఐ రంగా కృష్ణ, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, ఎంపీఓ తిరుపతి రెడ్డి, ఎస్సై మధుకర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు : డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి

నల్గొండ, డిసెంబర్ 5: అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్లు కోదాడ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ధాన్యం అక్రమ రవాణా, శాంతి భద్రతలు, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, తదితర అంశాలపై విలేకరులతో ఆయన మాట్లాడారు. కోదాడ డివిజన్ పరిధిలో ఇతర రాష్ట్రాల నుండి అనుమతులు లేకుండా ధాన్యాన్ని రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు చెప్పారు. అక్రమ రవాణా అరికట్టేందుకు డివిజన్ పరిధిలో 6 చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ చెక్ పోస్టుల వద్ద 24 గంటల పాటు తమ సిబ్బంది విధులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనుమతులు లేకుండా, సరైన పత్రాలు లేకుండా ధాన్యం రవాణా చేసే వాహనాలపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు ఏడు లారీలు, ఒక ట్రాక్టర్ ను సీజ్ చేసినట్టు చెప్పారు. పౌర సరఫరాల శాఖ సమన్వయంతో ప్రత్యేక డ్రైవ్ ను కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గంలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కోదాడ నియోజకవర్గంలో 120 గ్రామ పంచాయతీలను పరిశీలించగా అందులో 77 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి అక్కడ అదనపు బలగాలను వినియోగించనున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు వినూత్న చర్యలు చేపట్టడంలో భాగంగా పోలీస్ కళాజాతాలు గ్రామాల్లో పర్యటిస్తూ అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు మరింత బలపడతాయని, చట్టాన్ని అందరూ గౌరవించాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

విద్యార్థులకు ఉపాధి కల్పించేలా నైపుణ్యాలు అందించాలి

- డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

అమరావతి డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: విద్యార్థులకు ఉపాధి కల్పించేలా నైపుణ్యాలు అందించాలని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మెగా పిటిఎం సమావేశాలు నిర్వహించాలన్న మంత్రి లోకేష్ ఆలోచన అద్భుతమని అన్నారు. చిలకలూరి పేటలో శ్రీశారదా జెడ్పి ఉన్నత పాఠశాలలో టీచర్, పేరెంట్స్ మీటింగ్ లో పవన్ పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆత్మరక్షణ విద్యలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జాతీయ విద్యా విధానంలో స్కిల్ బేస్డ్ లెర్నింగ్ ఉండాలని ప్రధాని నరేంద్రమోడీకి విన్నవించానని, కూటమి నాయకులు పిల్లలకు గ్రంథాలయం సదుపాయాలు కల్పించాలని ఉన్నతాధికారులు పరిశీలించాలని పవన్ సూచించారు. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ అద్భుతంగా ఉందని అన్నారు. స్కూల్ క్రీడా మైదానం సరిపోవట్లేదని విద్యార్థులు తన దృష్టికి తెచ్చారని తెలియజేశారు. మెగా పిటిఎం సమావేశానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, శ్రీశారదా జెడ్పి ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. పిల్లల ఆలోచనలు మెరుగుపరిచేందుకు గ్రంథాలయం ఎంతో అవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు జనసేన నేతలు కృషి చేయాలని పవన్ ఆదేశించారు.

యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి కనబరచాలి : ఎం.పరంధామరెడ్డి

ఖమ్మం, డిసెంబర్ 5: బాల బాలికలు, యువతీ యువకులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి ఎం.పరంధామరెడ్డి అన్నారు. క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు గెలుపొంది ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా రిజర్వేషన్ ద్వారా ఉన్నత చదువులకు, ఉద్యోగాలు పొందాలన్నారు. జనవరి 5 నుండి 9వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రం చండీగఢ్‌లో జరగనున్న ఆల్ ఇండియా యూనివర్సిటీస్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లాకు చెందిన కాకతీయ యూనివర్సిటీలో ఃజూవట ద్వితీయ సంవత్సరం చదువుతున్న క్రీడాకారుడు యాసం జంపన్న ఎంపికయ్యాడు.

ఇటీవల వరంగల్ లో జరిగిన రాష్ట్రస్థాయి ఇంటర్ యూనివర్సిటీ రెజ్లింగ్ పోటీల్లో 86 కేజీల ఫ్రీ స్టైల్ విభాగంలో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి ఆల్ ఇండియా యూనివర్సిటీ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. పోటీలకు ఎంపికైన సందర్భంగా శుక్రవారం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారిని మర్యాదపూర్వకంగా కలవగా ఆయన అభినందనలు తెలియజేశారు. జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కోచ్ పి.కాశీ హుస్సేన్ వద్ద జంపన్న శిక్షణ పొందుతున్నాడు.

బీసీలంతా ఏకమై ఈ ప్రభుత్వాన్ని గద్దెదింపుతాం: తలసాని, శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, డిసెంబర్ 5:రిజర్వేషన్ల పరంగా బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సాయి ఈశ్వర్ ను మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ పరామర్శించారు. ఆయన కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. సాయి ఈశ్వర్‌కు మెరుగైన వైద్యం అందిచంఆలని వైద్యులను తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు.

అనంతరం మాజీ మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. సాయి ఈశ్వర్ కుటుంబానికి ప్రభుత్వం రూ. 50 లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ మిమ్మల్ని ఎవరు అడిగారని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ సర్కార్ మోసం చేసిందని అన్నారు. అధికార పార్టీ నేతల దౌర్జన్యాలకు నిర్మల్ జిల్లాలో సర్పంచ్ అభ్యర్థి భర్త రవీందర్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. నల్లగొండ జిల్లాలో సర్పంచ్ అభ్యర్థి భర్తను మంత్రి కోమటిరెడ్డి అనుచరులు కిడ్నాప్ చేసి మూత్రం తాగించారని పేర్కొన్నారు. జనాభాలో సగభాగం ఉన్న బీసీలు ఏకమై ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీసీ బిడ్డలు ఆవేశాలకు గురై బలవన్మరణాలకు పాల్పడవొద్దని కోరారు

నరసరావుపేటలో దారుణం ఆపరేషన్ చేసిన సర్జికల్ బ్లేడ్ ను కడుపు పెట్టి కుట్లు వేశారు

అమరావతి డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా నరసరావుపేటలో దారుణం వెలుగులోకి వచ్చింది. ఆపరేషన్ చేసిన సర్జికల్ బ్లేడ్ ను కడుపు పెట్టి కుట్లు వేశారు. రమాదేవి అనే మహిళ కడుపునొప్పితో ఆస్పత్రిలో చేరారు. ఆపరేషన్ చేసిన అనంతరం కడుపులో వైద్యులు బ్లేడు వదిలేశారు. తీవ్ర కడుపునొప్పితో మళ్లీ స్కానింగ్ చేయడంతో తొడ కండరాల్లో బ్లేడు ఉన్నట్టు గుర్తించారు. వైద్యుల నిర్లక్ష్యంపై మహిళ కుటుంబసభ్యుల ఆగ్రహం వ్యక్తం చేశారు.

తొలి దశ ర్యాండమైజేషన్ పూర్తి

-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యవేక్షణలో

-పకడ్బందీగా సాగిన ర్యాండమైజేషన్ ప్రక్రియ

నిర్మల్, డిసెంబర్ 5: కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. మొదటి విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు తొలి దశ ర్యాండమైజేషన్ మండలాల వారీగా నిర్వహించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.

ర్యాండమైజేషన్ ప్రక్రియ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో ఎన్నికల విధులు నిర్వహించేందుకు సరిపడినంత మంది పీఓ, ఓపీఓ లను నియమించనున్నారు. ఎన్నికల నిర్వహణకు సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. 20శాతం అదనంగా అదనపు కలెక్టర్ నియమించుకున్నట్లు పేర్కొన్నారు. దీనిద్వారా ఎన్నికల నిర్వహణలో అధికారుల కొరత తలెత్తకుండా ఉంటుందన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులతో కలెక్టర్ ఆత్మీయ అనుబంధం

-బాలసదనంను సందర్శించిన జిల్లా కలెక్టర్

నంద్యాల, డిసెంబర్ 5: నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ పట్టణంలోని బాల సదనంను శుక్రవారం జిల్లా కలెక్టర్ సందర్శించి అక్కడ ఉన్న చంటి పిల్లలతో ప్రేమగా, ఆత్మీయతతో ముచ్చటించి వారి శుభాకాంక్షలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడి పిల్లల సంక్షేమంపై వివరాలు తెలుసుకుని అందిస్తున్న సదుపాయాలు నివాసం, విద్య, పోషక ఆహారంపై అధికారులు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితులువారు పొందుతున్న సంరక్షణ, శుభ్రత పరిస్థితులను పరిశీలిస్తూ మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

బాల సదనంలోని చిన్నారులతో కలెక్టర్ ఆప్యాయంగా పలకరించి వారి అవసరాలు, చిన్న కోరికలను తెలియజేసుకోవడంతో పాటు పిల్లలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలను కలెక్టర్ తిలకించారు. బాధ్యతతో చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అమృత్ పథకం క్రింద ఆర్ఫన్ చిల్డ్రన్ హోమ్ చంటి పిల్లలకు ఎన్టీఆర్ వైద్య సేవ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ వెంట స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి లీలావతి, సంబంధిత అధికారులు ఉన్నారు.

కేయూ జంతు శాస్త్ర విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలిగా షమితా

వరంగల్, డిసెంబర్ 5: కాకతీయ విశ్వవిద్యాలయ జంతు శాస్త్ర విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలిగా జంతుశాస్త్ర విభాగం ప్రొఫెసర్ జి.షమితాను రెండు సంవత్సరాల కాలానికి నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే.ప్రతాప్‌రెడ్డి ఆమోదంతో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. షమితా ప్రస్తుత పాఠ్యప్రణాళిక అధ్యక్షులు ప్రొఫెసర్ ఈసం నారాయణ నుంచి శుక్రవారం బాధ్యతలు నేడు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యారులు షమితాను అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించాలి..

-పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

కరీంనగర్, డిసెంబర్ 5:మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతీ నెలా పాఠశాలలను పరిశీలించాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. కలెక్టరేట్‌లో పాఠశాల పర్యవేక్షణ, అభ్యాసన అభివృద్ధి అమలుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ శుక్రవారం సమీక్షించారు.

కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 14 మంది మండల విద్యాధికారులు, 36 మంది కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, తమ పరిధిలోని పాఠశాలలలో ప్రతీ నెలా మానిటరింగ్ నిర్వహించి, బోధనా ప్రక్రియలో ఉన్న లోటుపాట్లను గుర్తించి, సమీక్షా నివేదికను సిద్ధం చేసి, జిల్లా స్థాయి సమీక్షా సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

విద్యార్థుల్లో అభ్యాసనాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి ఎంఈవోలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతీ నెలా పాఠశాలలను పరిశీలించి, సమీక్ష చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ షోలు కాదు.. డొక్కలు నింపే విధానం రావాలి

సంగారెడ్డి, డిసెంబర్ 5: డ్రోన్ షోలు కాదు.. విద్యార్థుల డొక్కలు నింపే విధానాలు తీసుకురావాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కె.గోవర్ధన్ అన్నారు. పీడీఎస్‌యూ సంగారెడ్డి జిల్లా 4వ మహాసభ శుక్రవారం టీపీటీఎఫ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య వక్తగా హాజరైన గోవర్ధన్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని అసమానతలను తొలగించే శక్తి విద్యలోనే ఉందని పేర్కొన్నారు.

అన్ని వర్గాల వారికి విద్య అందించినప్పుడే బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అవకాశాలు సొంతం చేసుకుని సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతారని ఆయన అన్నారు. పాలకులు అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల, మతోన్మాద ప్రోత్సాహక విధానాల కారణంగా విద్య ఇప్పటికీ కొద్ది వర్గాలకే పరిమితమైందని విమర్శించారు. నూతన జాతీయ విద్యా విధానం ద్వారా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఉన్నత విద్యను పూర్తిగా కార్పొరేటీకరించడానికి కుట్ర చేస్తోందని ఆరోపించారు.

దేశవ్యాప్తంగా ఈ విధానం అమలుతో యూనివర్సిటీలు, కళాశాలల్లో కోర్స్ ఫీజులుపరీక్ష ఫీజులు భారీగా పెరిగి నిరుపేద విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారన్నారు. యూజీసీ కొత్త నిబంధనలు వర్సిటీల స్వతంత్రతను దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, రంగవల్లి వంటి వీరుల ఆశయాలతో విద్యార్థులు ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.

గ్లోబల్ సమ్మిట్ పేరుతో 2,500 డ్రోన్లతో గిన్నిస్ రికార్డు పేరున రాజకీయం చేస్తూ, మరోవైపు విద్యార్థులకు ఇవ్వాల్సిన రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వాయిదా వేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలను ఎదుర్కొక తప్పదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జాతీయ నాయకుడు పి.మహేష్, జిల్లా అధ్యక్షుడు ఎం.సురేష్, ఉపాధ్యక్షుడు సందీప్, జిల్లా నాయకులు శ్రీకాంత్, ఎండీ ఇస్మాయిల్, జస్విక, పూజ, దుర్గ ప్రసాద్, గోపాల్, రాకేష్, అశ్విని, జశ్విత్, వినోద్, వెంకటేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాను

నవాబుపేట, డిసెంబర్ 5: నాపై నమ్మకంతో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీవాణి అంజయ్య ప్రచారం ప్రారంభించారు.

నవాబుపేట మండలం కేంద్రానికి చెందిన శ్రీవాణి అంజయ్యను కాంగ్రెస్ పార్టీ బలపరచడంతో గ్రామంలో ఉన్న సమస్యలను తొలగించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఈ రోజు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజలు తమకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి తమను ఆశీర్వదిస్తే గ్రామానికి ప్రభుత్వం నుండి ఎమ్మెల్యే సహకారంతో నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.

జగన్మాతను దర్శించుకున్న నటుడు రాజ్ కుమార్..

విజయవాడ , డిసెంబర్ 5: రాజకీయాల్లో విలువలు కలిగిన రాజకీయ నాయకుడు గుమ్మడి నరసయ్య బయోపిక్ లో నటిస్తున్నట్లు కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ తెలిపారు. మంచి దర్శకుడు దొరికితే చంద్రబాబు నాయుడు బయోపిక్‌లో కూడ నటిస్తానని చెప్పారు. ప్రజలకు నరసయ్య చేసిన సేవలు తెలియజేయాలనే ఉద్దేశంతో హీరోగా ఈ చిత్రంలో నటిస్తున్నానని చెప్పారు.

విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్ దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఆలయ అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం అందజేసి అమ్మవారి చిత్రపటం ప్రసాదం అందజేశారు.

దర్శనం అనంతరం ఆయన మాట్లాడుతూ. దుర్గమ్మ దర్శనం ఎంతో ఆనందంగా, పాజిటివ్‌గా అనిపించిందన్నారు. తెలుగు రాజకీయ నాయకుడు గుమ్మడి నరసయ్య బయోపిక్‌లో నటిస్తున్నట్టు తెలిపారు. విలువలతో కూడిన నాయకుడి జీవిత కథలో నటించడం గర్వంగా ఉందని పేర్కొన్నారు.

మంచి దర్శకుడు దొరికితే చంద్రబాబు నాయుడు బయోపిక్‌లో ఆయన పాత్ర పోషించడానికి సిద్ధమని తెలిపారు. రామ్ చరణ్ నటిస్తున్న "పెద్ది" చిత్రంలో కూడా ఒక కీలక పాత్రలో నటిస్తున్నట్టు చెప్పారు. కన్నడ ప్రజల మాదిరిగానే తెలుగు ప్రేక్షకులు తనను ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

దర్శకుడు చెప్పిన కథ నచ్చడంతో గుమ్మడి నరసయ్య పాత్రను వెంటనే అంగీకరించినట్టు వివరించారు. ప్రజలకు ఆయన చేసిన సేవలు తెలియజేయాలనే ఉద్దేశంతో హీరోగా ఈ చిత్రంలో నటిస్తున్నానని చెప్పారు. రేపు పాల్వంచలో చిత్ర షూటింగ్ ప్రారంభోత్సవం జరగనున్నట్లు శివరాజ్‌కుమార్ ప్రకటించారు.

అనంతరం దర్శకుడు వరవేశ్వర్ యుగాలే మాట్లాడుతూ.. మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య పేద ప్రజల సంక్షేమానికి పేద ప్రజల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేసిన ఒక గొప్ప వ్యక్తిని ఆ వ్యక్తి జీవిత కథను నేటి తరానికి తెలియజేసేందుకే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు.

శివరాజ్ కుమార్ కు తాను చెప్పిన బయోపిక్ లైన్ నచ్చడంతో ఈ చిత్రంలో హీరోగా నటించేందుకు అంగీకరించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గుమ్మడి నరసయ్య ఏ విధంగా ఉంటారో ఆయనను శివ రాజ్ కుమార్ రూపంలో వెండితెరపై చూపిస్తానని స్పష్టం చేశారు. శివ రాజ్ కుమార్ ను హీరోగా ఎంపిక చేయడంలో ఈ విధమైన కాంట్రవర్సీ లేదని సున్నితమైన కథ నచ్చడంతోనే ఆయన హీరోగా నటించేందుకు అంగీకరించారని వివరించారు.

బతికున్న వ్యక్తి బయోపిక్ ను తీయాలని ఉద్దేశంతోనే తాను గుమ్మడి నరసయ్య జీవిత చరిత్రను ఎంచుకున్నట్లు పేర్కొన్నారు. రేపు పాల్వంచలో ప్రజల సమక్షంలో ఈ చిత్ర షూటింగ్ ఘనంగా ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు.

సినీ పక్కీలో రేషన్ బియ్యం లారీ మాయం

-లారీ కాంట్రాక్టర్, పౌరసరఫరాల అధికారుల కుమ్మక్కు
-300 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలించే యత్నం
-బియ్యం సరఫరా, దిగుమతి అంతా కాగితాల్లోనే
- విజిలెన్స్ అధికారుల అప్రమత్తతో లక్ష్మిపురం వద్ద చిక్కిన లారీ

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 05 : పేదలకు సర్కారు ఇచ్చే రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు దొడ్డిదారిలో దోచుకుంటున్నారు. ఉచితంగా వచ్చే బియ్యమే కదా, అందులో సర్కారు బియ్యమే కదా అదే సర్కారు వాళ్లతో జతకడితే మనకు అడ్డు ఎవరూ ఉండరని లారీ కాంట్రాక్టర్ సివిల్ సైప్లై ఉద్యోగులతో చేతులు కలిపి 300 క్వింటాళ్ల రేషన్ బియ్యం బస్తాలను లారీలో తరలించి చివరికి విజిలెన్స్ బృందానికి చిక్కారు. పక్కదారి పట్టిన రేషన్ బియ్యంపై అదనపు కలెక్టర్ వేణుగోపాల్ శుక్రవారం ఐడీఓసీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. భద్రాద్రి జిల్లా మణుగూరు మండలం మల్లూరు బఫర్ పాయింట్ నుండి ఈ నెల 2వ తేదీన పాల్వంచకు సరఫరా అయ్యే 300 క్వింటాళ్ల బియ్యం ఎంఎల్ఎస్ పాయింట్‌కు రావాల్సి ఉంది. అక్కడి నుండి రేషన్ షాపులకు వెళ్లాలి. కానీ ఈ లారీ మణుగూరులో బయల్దేరి ఎక్కడా ఆగకుండా నేరుగా బూర్గంపాడు మండలం లక్ష్మిపురం వద్దకు చేరింది. కాని లారీ ఎటు వెళ్లిందనేది అధికారులకు తెలియడం కోసం ప్రతీ లారీకి జీపీఎస్ ను అమర్చు తారు. కాని అక్కడే మోసం జరి గింది. లారీ కాంట్రాక్టర్ లారీకు ఉన్న జీపీఎస్ ను ఒక టూవీలర్ బైకుకు అమర్చాడు. జీపీఎస్ అమర్చిన బైక్ ద్వారా ఒక వ్యక్తి పాల్వంచలో బియ్యం దిగుమతి చేసే గోదాము వద్దకు వచ్చి అక్కడ ఉన్న గోదాము ఇన్ చార్జి, డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను కలిసి వారి వద్ద లారీ దిగుమతి చేసినట్లు కాగితాలపై లెక్కలు రాసుకున్నారు. తర్వాత రేషన్ షాపులకు చేరాల్సిన బియ్యం కూడా రేషన్ షాపులకు చేరినట్లు కాగితాల్లో లెక్కలు రాసుకున్నారు. గోదాముకు బియ్యం లారీ రాలేదు. పల్సర్ బైక్‌పై వచ్చిన వ్యక్తిని అదే గోదాము గేటు వద్ద కాపలా వ్యక్తి ఆపడంతో అసలు గుట్టు రట్టయింది.

వెంటనే సమాచారం తెలుసుకున్న హైదరాబాద్ విజిలెన్స్ బృందం స్థానిక పౌర సరఫరాల అధికారులతో అక్కడకు చేరుకుని బైక్‌పై వచ్చిన వ్యక్తిని ప్రశాంత్ గా గుర్తించారు. ఇతను లారీ కాంట్రాక్టర్ వద్ద పనిచేసే వ్యక్తిగా తేలింది. రంగంలోకి దిగిన పౌర సరఫరాల బృందం స్టాక్ పాయింట్ లో ఉన్న ఇన్‌చార్జి, డేటా ఎంట్రీ ఆపరేటర్ వద్ద కీలక సమాచారాన్ని తీసుకుని లారీ వెళుతున్న ప్రదేశాలను గుర్తించి బూర్గంపాడు మండలం లక్ష్మిపురం వద్ద ఆగి ఉన్న లారీను పట్టుకుని పాల్వంచ పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. లారీ కాంట్రాక్టర్‌తో పాటు డ్రైవర్, బైక్‌పై ప్రయాణించిన వ్యక్తి ప్రశాంత్, పౌర సరఫరాల ఉద్యోగులపై ఫిర్యాదులు చేయగా వారిపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ వెల్లడించారు. పాల్వంచ పోలీసుల విచారణలో మరికొన్ని నిజాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. ఇప్పటికి నాలుగు లారీల బియ్యాన్ని గతంలో లోడుకు రూ.50 వేలు ఇచ్చి తరలించినట్లు డ్రైవర్ ద్వారా తెలిసినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ సమావేశంలో సివిల్ సైప్లై డీఎం త్రినాద్ బాబు, జిల్లా అధికారి ప్రేమ్‌కుమార్, విజిలెన్స్ అధికారులు అంజయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే లింగంపల్లి అభివృద్ధి : కమ్రోద్దీన్

మెదక్, డిసెంబర్ 5: సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల పరిధిలోని లింగంపల్లి గ్రామం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందని మునిపల్లి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు కమ్రోద్దీన్ (బాబాపటేల్)అన్నారు. శుక్రవారం మండలంలోని లింగంపల్లిలో స్థానిక విలేకర్లతో సమావేశం నిరహించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ మాట్లాడుతూ మునిపల్లి మండలం లింగంపల్లిలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రత్యేక చొరవతో లింగంపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు.

లింగంపల్లి గ్రామానికి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మునిపల్లి మండలం లింగంపల్లి గ్రామానికి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు చేసిన ఘనత రాష్ట్రం మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కి దక్కుతుందన్నరు. గత పది ఏండ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి బాటలో నడిచాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎక్కడ అభివృద్ధి చెందిన దాఖలు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై తీవ్రంగా మండిపడ్డారు.

ఎన్నికల్లో ఇచ్చిన దొంగ హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలమైందన్నారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను అడ్డం పెటుకొని ఇందిరమ్మ చీరల పేరుతో నాసిరకమైన చీరలను పంపిణీ చేసి ప్రజల్లో మరోసారి నమ్మకం పోగొట్టుకున్నారని తెలిపారు.

అయ్యప్ప స్వామి ఆలయానికి ఐదు లక్షల విరాళం..

నిజాంపేట, డిసెంబర్ 5: మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి ఈ రోజు మేడ్చల్ పట్టణానికి చెందిన గడ్డం లక్ష్మి శ్రీరామ్ గౌడ్ దంప తులు ఆలయ నిర్మాణం కోసం రూ. 5 లక్షలవిరాళాలని ప్రకటించారు.

ఈ సందర్భంగా గురుస్వామి రంజిత్ గౌడ్ మాట్లాడుతూ.. నిజాంపేటలో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించామని ఆ హరిహర పుత్రుని ఆలయం నిర్మాణం కోసం ఎవరైనా దాతలు ముందుకు వచ్చినట్లయితే ఆలయ నిర్మాణంలో తమ వంతు కృషి చేసిన వారు అవుతారని అలాగే ఆలయ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ వారి పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు.

ఆలయ నిర్మాణానికి 5 లక్షల విరాళాన్ని ప్రకటించడం అయ్యప్ప స్వాములకు అన్నదాన భిక్ష ఏర్పాటు చేసిన గడ్డం లక్ష్మి శ్రీరామ్ గౌడ్ కుటుంబ సభ్యులకు అయ్యప్ప ఆశీస్సులు అనుగ్రహం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు యాద గౌడ్, బాలకృష్ణ, నవీన్ రెడ్డి, నాయిని వెంకటేశం, రామచంద్రం, బాల్రెడ్డి, నవీన్ గౌడ్, ప్రణయ్ గౌడ్, శ్రీకాంత్, ధనంజయ, శ్రీకర్, గేమ్ సింగ్, కృష్ణ , సతీష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఇండిగో పరిస్థితికి ప్రభుత్వ గుత్తాధిపత్యమే ప్రధాన కారణం : రాహుల్ గాంధీ

న్యూ డిల్లీ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);నిర్వహణపరమైన లోపాల వల్ల దేశంలోని అతి పెద్ద ఎయిర్‌లైన్ సంస్థ ఇండిగో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలుగుతోన్న విషయం తెలిసిందే. గత మూడు రోజులుగా వందలాది విమానాలను సంస్థ రద్దు చేసింది నేడు కూడా దాదాపు 400కిపైగా విమానాలు రద్దయ్యాయి. ఇండిగోలో నెలకొన్న ఈ సంక్షోభంపై కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తాజాగా స్పందించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.ఈ పరిస్థితికి ప్రభుత్వ గుత్తాధిపత్యమే ప్రధాన కారణ మని ఆరోపించారు. ఎప్పటిలాగే జాప్యాలు, రద్దులు, నిస్సహాయతకు మూల్యం చెల్లించేది సాధారణ పౌరులే అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ఇండిగో విమానాల రద్దు, అంతరాయాల కారణంగా దేశంలో విమానయాన రంగంలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఇండిగో వైఫల్యానికి ఈ ప్రభుత్వ గుత్తాధిపత్యమే ప్రధాన కారణం. ఎప్పటిలాగే జాప్యాలు, రద్దులు, నిస్సహాయ తకు మూల్యం చెల్లించేది సాధార ణ పౌరులే. ఇలాంటివి మరోసారి జరగకుండా ఉండేందుకు విమా నయాన రంగంతో సహా అన్నింటి లోనూ న్యాయమైన పోటీ ఉండాలి. మ్యాచ్‌ఫిక్సింగ్, గుత్తాధిపత్యాలు కాదు' అంటూ తన పోస్టులో రాసుకొచ్చారు. మరోవైపు ఈ పరిస్థితిపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చ చేపట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

సాయి ఈశ్వరాచారికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఘన నివాళి

నల్గొండ, డిసెంబర్ 5: బీసీ రిజర్వేషన్ల కోసం అమరుడైన సాయి ఈశ్వరాచారి చిత్రపటానికి దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించకపోవడం వల్ల యువత విద్యా, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో ప్రాతినిధ్యం కోల్పోవడంతో గ్రామ్రాంతికి గురై ఆత్మహుతి చేసుకోవడం బాధాకరం అన్నారు.

ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం బీసీ రిజర్వేషన్స్ విషయంలో కట్టుబడి ఆత్మహుతులను ఆపి, రాజ్యాంగబద్ధంగా రావాల్సి నటువంటి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు తక్షణమే వాయిదా వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చోల్లేటి భాస్కరాచారి, రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్, రంజాన్ బేగ్, డాక్టర్ భాషా చౌహాన్, కొండపల్లి శీను, దామెర సామ్సుంగ్, సుధాకర్ ఆచారి, శివ పాల్గొన్నారు.

వజ్రాయుదాంలాంటి ఓటు హక్కును అమ్ముకోవద్దు

-అగ్రకులాల బెదిరింపులకు లోనీగొద్దు .. ఓటు ఒక ఆయుధం లాంటిది

-కరెక్టు సమయం ఆలోచించండి మిత్రమా

-జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ పిలుపు

జోగులాంబ గద్వాల డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వజ్రాయుదాంలాంటి ఓటు హక్కును అమ్ముకోవద్దు అగ్రకులాల బెదిరింపులకు లోనీగొద్దు .. ఓటు ఒక ఆయుధం లాంటిది కరెక్టు సమయం ఆలోచించండి మిత్రమా అని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ పిలుపు ఓటర్లకు పిలుపునిచ్చారు. 500 నోటుకు, కోటర్ సీసకు, చికెన్ ముక్కకు ఓటు అమ్ముకొని ఆత్మగౌరవం చంపుకోవద్దని హితవు పలికారు. ఓటు మన తల్లి, చెల్లి, కొడుకు లాంటిదని,ఓటు హక్కును అమ్ముకోవద్దని, అమ్ముకోవడం వల్ల మీ ఓటు ప్రజాస్వామ్యాన్ని బలిచేస్తుందని తప్పుడు వ్యక్తులను ఎన్నుకునేలా చేస్తుందనీ అన్నారు ఓటు అమ్ముకోవడం పౌరుల గొంతును బలహీనపరుస్తుందనీ మరియు సమాజంలో అవినీతిని పెంచుతుందనీ డబ్బు లేదా బహుమతులు ఇచ్చే అభ్యర్థులు తరచుగా వారి సొంత ప్రయోజనాల కోసం పనిచేస్తారు, ప్రజలకు కాదన్నారు.

ఓటు అమ్ముకోవడం వల్ల కలిగే నష్టాలు:

ప్రజాస్వామ్యం బలహీనపడటం: మీరు మీ ఓటును అమ్మినప్పుడు, మీరు దానిని ప్రజాస్వామ్యం చేయలేని విధంగా దాని విలువను కోల్పోతారు. మీ ఓటును డబ్బుతో మార్చుకోవడం అనేది మీ ప్రజాస్వామ్య బాధ్యతను విడిచిపెట్టడం లాంటిది.

తప్పుడు అభ్యర్థులను ఎన్నుకోవడం: ఓటు కొనుగోలు చేసే అభ్యర్థులు తరచుగా ప్రజా సంక్షేమం కంటే తమ సొంత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తారు. దీనివల్ల ప్రజా సంక్షేమానికి హాని కలిగించే అభ్యర్థులు అధికారంలోకి వస్తారు.

పౌరుల గొంతును బలహీనపరచడం: ఎక్కువ మంది ఓట్లు వేసినప్పుడే ప్రజల గొంతు బలంగా వినిపిస్తుంది. ఓటు అమ్మడం వల్ల ఓటర్ల సంఖ్య తగ్గుతుంది, దీనివల్ల వారి సమస్యలు, ఆందోళనలు విస్మరించబడతాయి.

అవినీతి పెరుగుదల: ఓటు అమ్మడం అనేది ఒక రకమైన అవినీతి. ఇది సమాజంలోకి మరింత అవినీతిని తీసుకువస్తుంది, ఎందుకంటే ప్రజలు డబ్బు కోసం తమ హక్కులను వదులుకుంటారు.

అసమానత పెరుగుదల: డబ్బు, బహుమతులు వంటివి దుర్భర పరిస్థితుల్లో ఉన్న ఓటర్లను ప్రభావితం చేస్తాయని భావిస్తుంటారు. డబ్బు చెల్లించలేనివారు అన్యాయానికి గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు గ్రామాలు అభివృద్ధి కావాలంటే గ్రామానికి మంచి సేవ చేసే నాయకులను ఎన్నుకోవాలని, ఓటు తల్లి, తండ్రి బిడ్డల వంటిదని అన్నారు

లివిన్ రిలేషన్‌షిప్ పై రాజస్థాన్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు

-యుక్త వయసు వచ్చిన ఇద్దరు వ్యక్తులు సహజీవనం చేయవచ్చు

-సహజీవనం కొనసాగించేందుకు18 ఏళ్ల మహిళ, 21 ఏళ్ల అబ్బాయికి ఉండాలి

జైపూర్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాజస్థాన్ హైకోర్టు లివిన్ రిలేషన్‌షిప్ పై సంచలన వ్యాఖ్యలు చేసింది. యుక్త వయసు వచ్చిన ఇద్దరు వ్యక్తులు సహజీవనం చేయవచ్చు అని కోర్టు అభిప్రాయపడింది. ఒకవేళ ఆ ఇద్దరికీ పెళ్లి ఈడు రాకున్నా.. లివిన్ రిలేషన్‌లో కొనసాగవచ్చు అని కోర్టు వెల్లడించింది. పెళ్లి వయసు నెపంతో రాజ్యాంగ హక్కుల్ని కొట్టిపారేయలేమని కోర్టు పేర్కొన్నది. జస్టిస్ అనూప్ ధండ్ తన తీర్పులో ఈ వ్యాఖ్యలు చేశారు. 18 ఏళ్ల మహిళ, 19 ఏళ్ల అబ్బాయి.. తాజాగా రాజస్థాన్ హైకోర్టులో పిటీషన్ వేశారు. పరస్పర అంగీకారంతోనే ఇద్దరం రిలేషన్‌లో ఉన్నామని ఆ జంట కోర్టుకు చెప్పింది. 2025, అక్టోబర్ 27వ తేదీన సహజీవనం చేస్తామని ఓ ఒప్పందం కూడా కుదుర్చుకున్న విషయాన్ని ఆ జంట వెల్లడించింది. అయితే అమ్మాయికి చెందిన కుటుంబం ఆ లివిన్ రిలేషన్‌ను వ్యతిరేకిస్తున్నది. తమను చంపేస్తామని అమ్మాయి ఫ్యామిలీ బెదిరిస్తున్నట్లు ఆ జంట పిటీషన్‌లో పేర్కొన్నది. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును ఎవరూ పట్టించుకోవడం లేదని కూడా ఆ జంట తమ పిటీషన్‌లో ఆరోపించింది. ఆ పిటీషన్‌ను వ్యతిరేకిస్తూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివేక్ చౌదరీ వాదించారు. అబ్బాయికి 21 ఏళ్లు నిండలేదని, ఇంకా అతనికి పెళ్లి వయసు రాలేదని కోర్టుకు తెలిపారు. సహజీవనం కొనసాగించేందుకు అతనికి పర్మిషన్ ఇవ్వవద్దు అని కోర్టుకు వెల్లడించారురు. కానీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు కొట్టివేసింది. పెళ్లి వయసు రాలేదని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, స్వేచ్ఛా హక్కును హరించలేమని కోర్టు పేర్కొన్నది. భారతీయ చట్టాల ప్రకారం లివిన్ రిలేషన్‌ను నిషేధించలేమని, నేరంగా చూడలేమని కోర్టు చెప్పింది. పిటీషన్‌లో ఉన్న అంశాలను పరిశీలించాలని బిల్వారా, జోద్‌పూర్ పోలీసుల్ని జస్టిస్ ధండ్ ఆదేశించారు. యువ జంటకు రక్షణ కల్పించాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది.

దత్తాత్రేయ స్వామి ఆశిస్సులు ప్రజలపై ఉండాలి

– మంత్రి పొన్నం ప్రభాకర్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 5:(నేటినిజం ప్రతినిధి): బోయినపల్లి మండలం వరదవల్లిలో దత్తాత్రేయ స్వామి వారిని మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగామంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూదత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా రాష్ట్రం మంచి వర్షాలతో ప్రజలంతా అందరూ ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. మిడ్ మానేరు ప్రాజెక్ట్ రావడం వల్ల దత్తాత్రేయ స్వామి ఆలయం చుట్టూ నీరు వచ్చాయని, దత్తాత్రేయ జయంతి దర్శనం కోసం వచ్చే భక్తులకు బోట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేవలం జయంతి రోజు మాత్రమే కాకుండా శాశ్వతంగా బోటు ఏర్పాటు చేసేలా ఇరిగేషన్ వద్ద ఫైల్ పెండింగ్ లో ఉందని, దత్తాత్రేయ స్వామి ఆశీర్వచనం అందరి పైన ఉండాలని స్వామివారిని కోరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజా పాలన ప్రభుత్వం లో అనేక సంక్షేమ పథకాలు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని, భవిషత్ లో అనేక కార్యక్రమాలు చేపట్టడానికి ఆశీర్వచనం కావాలన్నారు. ప్రజాహితం కోరే వారందరికీ ముందుకు తీసుకురావాలని ముఖ్యమంత్రి అనేక సందర్భాల్లో చెప్తున్నారని, రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి గ్రామాల్లో కూడా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

క్లెయిమ్' ప్రక్రియను సజావుగా, వేగంగా చేయడం లక్ష్యం

హైదరాబాద్, డిసెంబర్ 5: 'క్లెయిమ్' ప్రక్రియను సజావుగా, వేగంగా చేయడం తమ లక్ష్యమని పాలసీబజార్ జాయింట్ గ్రూప్ సీఈఓ సర్భవీర్ సింగ్ తెలిపారు. హైదరాబాద్‌లో పాలసీబజార్ 'ఇన్సూరెన్స్ కా సూపర్ హీరో' నాలుగో ఎడిషన్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాలిసీబజార్ కస్టమర్లు, నాన్-కస్టమర్లు ఇద్దరూ తిరస్కరణకు గురైన, నిలిచిపోయిన క్లెయిమ్‌లను పాలిసీబజార్ సహాయంతో మంజూరు చేయించుకున్న ఆశాజనక అనుభవాలు పంచుకున్నారు. ఈ కథలన్నీ పాలిసీబజార్ 'సూపర్ హీరోలు' అచంచలమైన పట్టుదల, నిబద్ధతతో పాటు మా ఇన్సూరర్ భాగస్వాముల సహకారంతో సాధ్యంచేశారు. వీరందరినీ 'ఇన్సూరెన్స్ కా సూపర్ హీరో' అవార్డులతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్ కష్టపడి సంపాదించిన డబ్బును ప్రీమియంగా చెల్లిస్తారన్నారు. అవసరానికి అందుతాయని ఆశిస్తారన్నారు. సాంకేతిక సమస్యల్లో చిక్కుకు పోవడాన్ని హర్చించరన్నారు. ప్రతి క్లెయిమ్ మా దృష్టిలో ఒక కుటుంబం దురదృష్టకర పరిస్థితిని, ఆసుపత్రి చేరికను, పెరుగుతున్న వైద్య ఖర్చులను సూచిస్తాయన్నారు. ఆ భారాన్ని తగ్గించడమే ఆరోగ్య బీమా ఉద్దేశమన్నారు. క్లెయిమ్ సమాధాన్ దివస్ వంటి కార్యక్రమాలు, ఫీల్డ్‌లో పని చేసే ప్రత్యేక క్లెయిమ్ సహాయక బృందాల ద్వారా వేల సంఖ్యలో నిలిచిపోయిన కేసులను మళ్లీ తెరవడం, కోట్ల రూపాయల విలువైన క్లెయిమ్‌లను విజయవంతంగా ప్రాసెస్ చేయడం వంటి కీలక సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. ఈ చర్యలు వినియోగదారుల నమ్మకాన్ని మరింతగా పెంచిందన్నారు. క్లెయిమ్ ప్రాసెసింగ్‌లో ఉన్న ప్రమాణాలు మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయని చెప్పారు. ఏ క్లెయిమ్ అన్యాయంగా తిరస్కరించ బడకుండా లేదా నిలిచిపోకుండా చూస్తామన్నారు.

ఈ సందర్భంగా కస్టమర్ మురళి తన అనుభవాన్ని పంచుకున్నారు. 'నా తండ్రికి స్టేజ్4 క్యాన్సర్ ఉంది, 30కి పైగా హాస్పిటలైజేషన్లు జరిగాయి. మొదట మా క్లెయిమ్ తిరస్కరించబడింది. వెంటనే పాలసీబజార్ రంగంలోకి దిగింది. అవసరమైన పత్రాలు సేకరించింది. ప్రతి దానిని ఆమోదం పొందేలా చూసింది. పాలసీలోని అన్లిమిటెడ్ రిస్టోరేషన్ వల్ల రూ.1.2 కోట్లకు పైగా ఖర్చైన చికిత్సలో అందులో 25 ఖరీదైన ఇమ్యూనోథెరపీ సెషన్లు కూడా పూర్తిగా కవరయ్యేలా చూసింది' అని తెలిపారు. ఈ సందర్భంగా మరొక కస్టమర్ మారెళ్ల శ్రీనివాసరావు తన అనుభవాన్ని పంచుకున్నారు. 'నాకు అక్యూట్ ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ వచ్చింది. అకస్మాత్తుగా ఎవల్యూషన్, సర్జరీ కోసం దాదాపు ఆరు లక్షలు అవసరం అయింది. రాత్రి సమయంలో ఆలస్యంగా పాలసీబజార్‌కు సమా చారం ఇచ్చినా వాళ్ల బృందం వెంటనే స్పందించింది. ఇన్సూరర్ తో సమన్వయం చేస్తూ నాకు మార్గనిర్దేశం చేసింది. నిరంతర ఫాలోఅప్స్‌తో ప్రాథమిక, తుది క్లె యిమ్‌లు రెండూ త్వరగా ఆమో దం పొందాయి. ఆ అత్యవసర సమయంలో సజావుగా డిశ్చార్జ్ అయ్యేలా చూశారు' అని పేర్కొన్నారు.

అన్ని కాలాలు మనకు అనుకూలంగా ఉండవు.. కష్టాలకు వెరవకూడదు: కేసీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 5: గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలోని గ్రామాలన్నీ స్వయం సమృద్ధి చెందాయని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తెలిపారు. స్వయం పాలిత కేంద్రాలుగా, గ్రామీణ ఆర్థిక వ్యవసలుగా వర్ధిల్లాయని అన్నారు. దళిత, గిరిజన, బహుజన, మహిళా వర్గాలకు కుల వృత్తులకు తాము అందించిన ప్రోత్సాహం, గ్రామీణాభివృద్ధికి అమలు చేసిన పథకాలు, పల్లె ప్రగతికి అందించిన ఆర్థిక సహకారం తెలంగాణ పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి తోడ్పాటు అందించాయని పేర్కొన్నారు. దార్శనికతతో తాను సీఎంగా చేపట్టిన పాలనా సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని చెప్పారు.

తెలంగాణ ముఖ్యమంత్రిగా తాను దత్తత తీసుకున్న గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రవెల్లి, నర్సన్నపేట గ్రామాల నూతన సర్పంచులు, వార్డు మెంబర్లు శుక్రవారం కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. వారిని తన నివాసానికి సాదరంగా ఆహ్వానించి, గ్రామస్తుల సమష్టి మద్దతుతో ఎన్నికైన సర్పంచులను శాలువాలతో సత్కరించిన కేసీఆర్ వారికి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా తన వద్దకు వచ్చిన గ్రామస్తులను గుర్తుపట్టి పేరు పేరునా పలకరించి, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో వాతావరణం, మౌలిక వసతుల అందుబాటు, పండుతున్న పంటల పరిస్థితి గురించి పేరు పేరునా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా.. తెలంగాణలో గత బీఆర్ఎస్ పాలనలో గొప్పగా వర్ధిల్లిన గ్రామాల పరిస్థితిని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రకాలుగా దిగజారిన పరిస్థితిని, గ్రామస్తులు కేసీఆర్ దృష్టికి తెచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. నాడు విద్యుత్, సాగునీరు సహా వ్యవసాయాభివృద్ధికి కేసీఆర్ ముఖ్యమంత్రిగా అందించిన సహకారం, పల్లె ప్రగతికి కేసీఆర్ ప్రభుత్వం క్రమం తప్పకుండా విడుదల చేసిన నిధులు, గొల్ల కురుమ, ముదిరాజ్ బెస్త, గౌడ, పద్మశాలి సహా చాకలి, మంగలి సబ్బండ కుల వృత్తులకు, దళిత బహుజన గిరిజన మహిళల కోసం ప్రత్యేకంగా అమలుచేసిన పథకాలు, అందించిన ఆర్థికసాయం గురించి చర్చిస్తూ స్మరించుకున్నారు. క్రమం తప్పకుండా ఆసరా సహా సకల రకాల పింఛన్లు అందిన ఆర్థిక సహకారంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఎంత గొప్పగా ఫరిడవిల్లిందో చర్చ జరిగింది. ఈ సందర్భంగా సమావేశం లో ఒక గ్రామస్తుడు మాట్లాడుతూ ''సార్ తమరి హయాం మా పల్లె లకు సువర్ణ యుగం. ఇప్పుడే ముంది సార్. గోస మిగిలింది. అన్ని కులాలు అరిగోస పడుతున్న యి.

ఏదైనా.. పోగొట్టుకున్నంకనే అర్థమైతది.. సార్. మీరు వున్నప్పుడు తెల్వలె మీ విలువ.. ఇప్పుడు అర్థమైతాంది. మల్ల మీరొస్తే తప్ప తెలంగాణ పల్లెలకు మునుపటి కళ రాదు.. మల్ల మీరే రావాలే.. వస్తరు.. కాంగ్రెస్ ప్రభుత్వంల ఇగ మాగ్గూడ రొండెండ్లకే సరిపోయింది సార్" అని అన్నారు. కాగా ఆయన వివరించినప్పుడు బాధతో పాటు నవ్వులు విరిశాయి. అందుకు సమాధానంగా మాట్లాడిన కేసీఆర్ వారికి ధైర్యం చెప్పారు.

మనకు అన్ని కాలాలు అనుకూలంగా వుండయి. కొన్ని కొన్ని సమయాల్లో కష్టాలు వస్తయి. వాటికి వెరవకూడదు. మల్లా మన ప్రభుత్వమే వస్తది.

తెలంగాణ పల్లెలకు తిరిగి మంచిరోజులు వస్తయి. అప్పడిదాకా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్య పడొద్దు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో స్వయంశక్తితో పల్లెలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు నడవాలె '' అని గ్రామస్తులకు కేసీఆర్ సూచించారు. '' ఇప్పుడు నూతనంగా ఎన్నికైతున్న సర్పంచులు గొప్ప ఆలోచనలతో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రణాళికలు రచించుకోవాలి. గంగదేవిపల్లి లాంటి అభివృద్ధి చెందిన స్వయం సహాయక గ్రామాలను ఆదర్శంగా తీసుకొని, ప్రజల భాగస్వామ్యంతో కమిటీలు వేసుకొని, మన పని మనం చేసుకుంటూ, మన పల్లె అభివృద్ధికి పాటుపడాలి. ఎవరో ఏదో చేస్తారని ఏదో ఇస్తారని ఆశలు పెట్టుకొని ఆగం కావద్దు.." అని కేసీఆర్ తెలిపారు .జాతీయ, అంతర్జాతీయంగా పల్లెల ప్రగతి కోసం గొప్ప వ్యక్తులు చేసిన కృషి గురించి కేసీఆర్ వివరించారు. బంగ్లాదేశ్‌కు చెందిన సామాజిక ఆర్థిక వేత్త, స్వయం సహాయక బృందాల ఏర్పాటుకు స్ఫూర్తిదాత, ప్రొఫెసర్ యూనిస్‌తో పాటు మన దేశానికే చెందిన అన్నా హజారే లాంటి దార్శనికుల గురించి వారి కృషిని వివరించారు.

రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

న్యూఢిల్లీ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇవాళ కీలక ప్రకటన చేసింది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. 5.5 శాతం నుంచి 5.25 శాతానికి రెపో రేటు తగ్గించారు. మూడు రోజుల పాటు సాగిన మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. రెపో రేటు తగ్గింపు అంశాన్ని ఆయన ఇవాళ ప్రకటించారు. రెపో రేటు తగ్గించడం వల్ల .. మరింత చౌకగా రుణాలు పొందే అవకాశం ఉంటుంది. జూన్‌లో జరిగిన ఎంపీసీ మీటింగ్‌లో రెపో రేటును 6 శాతం నుంచి 5.5 శాతానికి తగ్గించారు.

హవాలా మార్గంలో కారులో తరలిస్తున్న భారీ నగదును పోలీసులు

-రూ.4 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్న బోయిన్‌పల్లి క్రైమ్ పోలీసులు

హైదరాబాద్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: హవాలా మార్గంలో కారులో తరలిస్తున్న భారీ నగదును పోలీసులు పట్టుకున్నారు. శామీర్‌పేటలో పక్కా సమాచారంతో తనిఖీలు చేసిన పోలీసులు ఓ కారులో టైర్లు, సీట్ల కింద దాచిన రూ.4 కోట్ల నగదును బోయిన్‌పల్లి క్రైమ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హవాలా కేసులో 2024లో ఓ వ్యక్తి పరారయ్యాడు. శుక్రవారం ఆ వ్యక్తి భారీ మొత్తంలో నగదుతో నిజామాబాద్ నుంచి వస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో తనిఖీలు చేపట్టిన పోలీసులు శామీర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డు వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకొని, హవాలాలో తరలిస్తున్న నగదును సీజ్ చేశారు.

హైదరాబాద్‌లో అప్‌గ్రాడ్ 'లెర్నింగ్ సపోర్ట్ సెంటర్'లు ప్రారంభం

– మాదాపూర్, అమీర్‌పేట్లో ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబర్ 5: యువతకు ఉద్యోగోన్నతి కల్పించే నైపుణ్య శిక్షణ అందించడానికి గ్లోబల్ స్కిల్లింగ్ కంపెనీ అప్‌గ్రాడ్ దేశవ్యాప్తంగా 'లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ (ఎల్ఎస్సీ)' నెట్‌వర్క్‌ను విస్తరిస్తుంది. అందులో భాగంగా హైదరాబాద్‌లో రెండు కొత్త సెంటర్లను ప్రారంభించింది. ఈ సెంటర్లో ఒకటి మాదాపూర్, రెండు అమీర్‌పేట్లో ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా అప్‌గ్రాడ్ ఆఫ్‌లైన్ సీఓఓ మనిష్ కల్రా మాట్లాడుతూ పైలట్ దశ విజయవంతంగా ముగిసిన తర్వాత పుణే, కోల్‌కతా, ఇండోర్, భోపాల్, బెంగళూరు తదితర నగరాల్లో పదకొండు సెంటర్లను ప్రారంభించామన్నారు. ఈ నెట్‌వర్క్‌ను 2026 మార్చి నాటికి 40 సెంటర్లకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. మెట్రో, టైర్-2 నగరాల్లో ఉన్న విద్యార్థులకు హైబ్రిడ్ లెర్నింగ్‌ను మరింత చేరువ చేయాలన్నదే మా ఉద్దేశమన్నారు. ప్రతి లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ డిజిటల్ స్కేలబిలిటీని ఆఫ్‌లైన్ మార్గదర్శకత్వంతో కలిపిన మోడల్‌పై పని చేస్తుందన్నారు. దీని ద్వారా పట్టభద్రులకు, కెరీర్ ప్రారంభ దశలో ఉన్న ప్రొఫెషనల్స్‌కు ప్రాక్టికల్ అనుభవం, మెంటర్‌షిప్, వాస్తవ ప్రపంచ పరిజ్ఞానం లభిస్తుందన్నారు. అభివృద్ధి చెందుతున్న టెక్, జీసీసీ, డిజిటల్-ఫస్ట్ రంగాలకు సరిపోయే అప్లికేషన్-ఫస్ట్ నైపుణ్యాలను అందించడం ద్వారా ఈ సెంటర్లు హైదరాబాద్‌లో ఉపాధి అవకాశాలను బలోపేతం చేస్తుందన్నారు. ఆధునికమవుతున్న పరిశ్రమల్లో స్థానిక ప్రతిభకు మరిన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సెంటర్లలో డేటా సైన్స్, ఏఐ/ఎంఎల్, ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ వంటి అధిక డిమాండ్ ఉన్న రంగాల్లో 4 నుంచి 6 నెలల కోర్సులు కలవన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది పట్టభద్రులు ఉద్యోగ రంగంలోకి అడుగుపెడుతున్నారన్నారు. అయితే, కంపెనీలు ఆశించే నైపుణ్యాలు, సంప్రదాయ విద్యా సంస్థలు అందించే శిక్షణ మధ్య పెద్ద అంతరం ఉందన్నారు. ఇక్కడే మా ఆఫ్‌లైన్ సెంటర్లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఇవి కోచింగ్ సెంటర్లు కాదని, ఉద్యోగాలకు సిద్ధం చేసే నిజమైన లెర్నింగ్ హబ్‌లని తెలిపారు. ప్రొఫెషనల్ స్కిల్లింగ్‌లో పదేళ్ల అనుభవంతో విద్యా విధానాలు ఎలా మారాయో? చూశామన్నారు. ఈ పరిస్థితుల్లో అకడమిక్ లెర్నింగ్‌ను పరిశ్రమ అవసరాలు, మార్గదర్శక మెంటర్‌షిప్‌తో కలిపినప్పుడు వ్యక్తులు అత్యంత వేగంగా ఎదుగుతారన్నారు. టెక్, డిజిటల్ రంగాల్లో ముఖ్యంగా జీసీసీ కేంద్రిత కార్యకలాపాల్లో హైదరాబాద్ వేగంగా ఎదగడంతో ఏఐ/ఎంఎల్, క్లౌడ్ టెక్నాలజీలు, డేటా సైన్స్ వంటి రంగాల్లో జాబ్-రెడీ నైపుణ్యాల కోసం భారీ డిమాండ్ ఏర్పడిందన్నారు. ఈ కోర్సులు పరిశ్రమ నిపుణులచే రూపొందించబడ్డాయన్నారు. ఈ నూతన ఆర్థిక వ్యవస్థకు అవసరమైన సాంకేతిక, పవర్ స్కిల్స్‌ను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయబడ్డాయన్నారు. ప్రాక్టికల్ వ్యాయామాలు, సహకార లెర్నింగ్, మెంటర్‌షిప్‌లను అనుసరించిన ఆన్‌లైన్ కంటెంట్‌తో కలిపిన లోకలైజ్డ్ లెర్నింగ్ పాథ్స్ ద్వారా విద్యార్థులు సిద్ధాంత జ్ఞానాన్ని అన్వయ నైపుణ్యాలుగా మార్చుకుని, వేగంగా మారుతున్న హైదరాబాద్ కార్పొరేట్ ప్రపంచంలో తమ కెరీర్ పురోగతిని వేగవంతం చేసుకుంటూ నేర్చుకోవడమే లక్ష్యమని పేర్కొన్నారు. పరిశ్రమ నివేదికల ప్రకారం.. భారత్‌లో ప్రతి సంవత్సరం దాదాపు 15 లక్షల ఇంజినీరింగ్ పట్టభద్రులు తయారవుతున్నారని, వీరిలో కేవలం 45 శాతం మాత్రమే పరిశ్రమ ప్రమాణాలకు తగిన నైపుణ్యాలతో ఉన్నారని అంచనా అన్నారు. ఆన్‌లైన్ లెర్నింగ్ స్కేలబిలిటీతో పాటు ఆఫ్‌లైన్ మెంటర్‌షిప్ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు సరిపోయే జాబ్-రెడీ, అప్లికేషన్-ఆధారిత నైపుణ్యాలను అందిస్తుందని తెలిపారు. యువ పారిశ్రామికవేత్తలకు ఫ్రాంచైజ్ భాగస్వాములుగా చేరే అవకాశాన్ని కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు.

దత్తాత్రేయ దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు

– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 5:(నేటినిజం ప్రతినిధి): దత్తాత్రేయ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. గత మూడు రోజులుగా స్వామి వారిని భక్తులు దర్శించుకుంటున్నారని, ప్రభుత్వం తరుపున భక్తలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. స్వామి వారి దర్శనం కోసం భక్తులకు బోటు సౌకర్యం ఏర్పాటు చేశామని, మన ప్రాంతంలో లోని రాజన్న ఆలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రుల,దేవాదాయ శాఖ మంత్రుల సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. భక్తులందరికీ దత్తత్రేయా స్వామి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఆహ్వానము
కొసరాజు ఆర్తి & జాహ్నవి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్
చి॥ల॥సౌ॥ కొసరాజు ఆర్తి జయంతి సందర్భంగా
శ్రీమతి కొసరాజు సౌభాగ్యం సంచాలకత్వంలో ప్రచురించిన 'దిగురింపులేని పర్వం' కవితాసంకలనం ఆవిష్కరణ
'అంతా అనితిమయం - అంతం చేయాలి మనమిక' అనే అంశంపై ఎపోలీకిరణం పోటీష్యంతో
నిర్వహించిన కవితలపోటీ విజేతలకు బహుమతి ప్రదానం
ముఖ్యఅతిథి : డా॥వై.రామకృష్ణారావు
ఎపోలీకిరణం
సభాధ్యక్షులు : శ్రీ లైన దేవదాసు
సంపాదకులు- వేలిబిడా బిడప్రతిక
విశిష్ట అతిథి : శిరోమణి డా॥వంశీరామరాజు
వంశీ ఇంటర్నేషనల్ ఫ్రీడమ్ పురస్కార అధ్యక్షులు
పుస్తక పరిచయం : డా॥పి.లలితవాణి
ఎపోలీకిరణం
సభాప్రారంభకులు : శ్రీ పాతూరి సుబ్బారావు
సంపాదకులు- ఎపోలీకిరణం
కార్యక్రమ నిర్వహణ : శ్రీ పిచ్చూరి వెంకటరావు
ఎపోలీకిరణం సలహాకారులు
అతిథి సత్కారం : శ్రీ కొసరాజు రాజేంద్రప్రసాద్
కవితలపోటీ విజేతలు
శ్రీ మానశ్రీ మల్లిక్-హైదరాబాద్
శ్రీ నల్లు రమేష్-పోలిరెడ్డి పాలెం
శ్రీ సంఘమిత్ర - విశాఖపట్టణం
డా॥సి.భవానీదేవి-హైదరాబాద్
శ్రీ తాండ్ర చిరంజీవి-వరంగల్
శ్రీమతి తొన్నలగడ్డ శ్యామల - హైదరాబాద్
శ్రీమతి రాధకృష్ణ కర్ల-విజయవాడ
location
కవితాసంకలనంలో ప్రచురించబడిన కవితల కవులు/కవయిత్రులకు పుస్తకం అందజేయబడుతుంది.
తేది: డిసెంబర్ 11,2025న గురువారం సా॥5.30 గంటలకు
వేదిక: కొసరాజు ఆర్తి&జాహ్నవి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్, ఇం.నం.1-1-9/1, మోహన్‌నగర్ కాలని
కొత్తపేట, హైదరాబాద్-500102
కొసరాజు ఆర్తి జాహ్నవి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్
శ్రీమతి కొసరాజు సౌభాగ